APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 235 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, జులై 26, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఏపీలో ఐదేళ్లపాటు..

# జగన్ అరాచకం

నిరాఘాటంగా అరాచక, విధ్వంస పాలన

యధేచ్ఛగా హత్యలు, అత్యాచారాలు, దాడులు, దోపిడీలు


బాధితుల్లో కోడెల, రఘురామ, పవన్,అచ్చెన్న, అయ్యన్న,అనిత

రఘురామ టార్చర్ చూసి జగన్ పైశాచికానందం

అసెంబ్లీ వేదికగా అక్రమ వేధింపు కేసుల చిట్టా విడుదల

శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు

### కక్షసాధింపుతో విపక్ష నేతలపై కేసులు



6



## విశాఖ పాలిటెక్నిక్‌లో మరుగుదొడ్ల సమస్య

చర్యలు తీసుకోవాలన్న బిజెపి ఎమ్మెల్యే

సమస్యలు లేకుండా చూస్తామన్న మంత్రి లోకేశ్

4

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి



గత ప్రభుత్వ విధ్వంసం నుంచి విజయతీరాలకు

ఆర్థిక లోటు నుంచి కోలుకునే దిశగా అడుగులు

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కేటాయింపులు

ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు

ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లు

రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు

వ్యవసాయానికి రూ.72,659 కోట్లు

ఉద్యానశాఖకు రూ.737కోట్లు

పశుసంవర్ధశాఖకు రూ.1,980కోట్లు

రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723కోట్లు

గృహజ్యోతికి రూ.2,418కోట్లు

ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3836కోట్లు

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.29,816 కోట్లు

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రూ.1,525 కోట్లు

స్త్రీ, శిశు సంక్షేమానికి రూ. 2,736 కోట్లు

ఎస్సీ సంక్షేమం రూ.33,124కోట్లు

ఎస్టీ సంక్షేమం రూ.17,056కోట్లు

మైనార్టీ సంక్షేమం రూ.3,003కోట్లు

బీసీ సంక్షేమం రూ.9,200 కోట్లు

వైద్య, ఆరోగ్యం రూ. 11,468 కోట్లు

ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు

అడవులు, పర్యావరణం రూ.1,064 కోట్లు

పరిశ్రమల శాఖకు రూ. 2,762 కోట్లు

ఐటీ శాఖకు రూ.774 కోట్లు

నీటిపారుదల రంగానికి రూ.22,301 కోట్లు

విద్యకు రూ.21,292 కోట్లు

హోంశాఖకు రూ.9,564కోట్లు

రోడ్లు, భవనాల శాఖకు రూ.5,790 కోట్లు

6

## కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానం లేదు

బడ్జెట్‌లో అన్నిరంగాలను విస్మరించారు

వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై అస్పష్టత

మీడియా పాయింట్ వద్ద కెసిఆర్ విమర్శలు

ఓటమి తరవాత తొలిసారి అసెంబ్లీకి హాజరు

హైదరాబాద్,జూలై25(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర



బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు‘ అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. . రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతులను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.

## గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

హోంశాఖకు బడ్జెట్ లో రూ.9,564 కోట్లు కేటాయింపు

హైదరాబాద్,జూలై25(పీపుల్స్ మోటివేషన్) :

రాజధాని హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పేట్రేగిపోతున్న గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇటీవల సినీ పరిశ్రమకు కూడా కీలక సూచనలు సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా బడ్జెట్ లోనూ దీన్ని ప్రధానంగా ప్రస్తావించారు. యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల కట్టడి, శాంతి భద్రతల కోసం హోం శాఖకు బడ్జెట్ లో రూ. 9,564 కోట్లు కేటాయించింది. మాదక ద్రవ్యాల వినియోగం చాలా ప్రమాదకరం. యువత దీని బారినపడితే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను ఈ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రవాణా, వినియోగం చేస్తూ పట్టుబడితే వారిని ఉపేక్షించొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. తెలంగాణ మాదకద్రవ్య నిరోధక సంస్థకు తగిన సౌకర్యాలు కల్పించి దాన్ని బలోపేతం చేశాం. విద్యాసంస్థల్లో వీటి కట్టడికి యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి.. 4,137 మంది విద్యార్థులను యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా నియమించాం. మాదక ద్రవ్యాల వల్ల జరిగే హానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖుల సహకారం తీసుకుంటున్నాం. వీటికి సంబంధించిన కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాం అని ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. మరోవైపు నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపైనా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ విషయాన్ని కూడా మంత్రి భట్టి బడ్జెట్ ప్రసంగంలో



ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో అవసరం. అభద్రతా వాతావరణంలో పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపించవు. ఈ మధ్య వైట్ కాలర్, సైబర్ నేరాలు పోలీసు వ్యవస్థకు సవాల్‌గా మారుతున్నాయి. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ విభాగానికి అవసరమైన వాహనాలు అందించాం. ఆధునిక నేర పరిశోధనలో పోలీసులకు శిక్షణ ఇస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో సైబర్ క్రైమ్ ఫిర్యాదులను నమోదు చేసే అవకాశం కల్పించాం. ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు చేసేలా వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబరుపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణా తరగతులు నిర్వహించాం అని మంత్రి భట్టి వివరించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## సంపాదకీయం

# బిజెపి కుత్సిత రాజకీయాలు !


రాజకీయాల్లో బుకాయింపులు, బెదరింపులు..ఎదురుదాడులు సర్వసాధారణమయ్యాయి. ఈ మధ్య ఇవి మరీ ఎక్కువయ్యాయి. బడ్జెట్ నిర్లక్ష్యంపై తెలంగాణ అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ సందర్భంగా అనేక విషయాలు గమనించవచ్చు. ప్రధానంగా బిజెపి ఈ విషయంలో తన దురుసుతనాన్ని ప్రదర్శించింది. అసెంబ్లీలో బిజెపి పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభలో నిర్మలా సీతారామన్‌లు చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇలాంటి నేతలను ఎన్నుకున్నందుకు సిగ్గుపడాలి. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయా లేదా అన్నది ప్రధాన అంశం. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఖుల్లంఖుల్లాగా తేలింది.. బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణకు కేటాయింపులు జరిగిన దాఖలాలు లేవు. ఈ విషయంపై మాట్లాడుకోవడంలో తప్పు లేదు. అసెబ్లీలో చర్చించుకోవడంలోనూ తప్పులేదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. కాంగ్రెస్, బిజెపిలకు మధ్యనో లేదా, బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు మధ్య వ్యవహారమో కాదు. ఇది నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఈ విషయంలో పార్టీల నేతలతంతా జావాబుదారీగా ఉండాల్సిందే. బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మొదటి నుంచి తెలంగాణ పట్ల కక్ష చూపిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కుర్చీని కాపాడుకునే విధంగా ఈ బడ్జెట్ ఉంని, బీహార్, ఎపిలను మాత్రమే ప్రధాని పట్టించు కున్నారని, ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదని సిఎం రేవంత్ విమర్శించారు. ఇండియా కూటమి నేతలు కూడా ఇదే విషయమై ఆందోళన చేశారు. రాష్ట్ర ఏర్పాటును అవమానించిన ప్రధాని మోడీ మొదటి నుంచి రాష్ట్రంపై కక్ష చూపిస్తున్నారని సిఎం రేవతం మండిపడడంలో తప్పులేదు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఇప్పటికే 18 సార్లు కేంద్రాన్ని కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి న్యాయం చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. 41లక్షల కోట్ల బడ్జెట్‌ను కేవలం ఎన్డీఏ మిత్ర పక్ష రాష్ట్రాలకే దోచిపెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంలో తప్పులేదు. అయితే దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చాలా అపహాస్యంగా ఉన్నాయి. ఢిల్లీకి వచ్చింది మాకోసం కాదు..కాంగ్రెస్ పెద్దలను కలవడానికే అని ఎద్దేవా చేయడం ఆయన సంకుచిత రాజకీయాలను బయటపెట్టింది. నిజానికి కేటాయింపులు జరిగాయని ఇప్పటికీ కేంద్రమంత్రి చెప్పలేక పోతున్నారు. జరిగితే ఎక్కడ ఎంతమొత్తం పెట్టారో చెప్పాలి. కానీ అలా చెప్పకుండా ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక కేంద్రంపై విమర్శలు చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడంలో తమ ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. కేసీఆర్ ఎలాగైతే వ్యవహరించారో అదే తరహాలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలోనే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తుండటం తెలంగాణ ప్రజల దురదృష్టమని తనదైన రాజకీయ విశ్లేషణ ఇచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు తెలంగాణ ప్రజలందరినీ అవమానిం చేలా ఉందని కూడా మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు లేవు సరికదా పాత పింఛన్లు కూడా ఇవ్వడం లేదని ఓ నిట్టూర్పు విడిచారు. ఎన్ని హామీలిచ్చారు..? ఏం చేశారో చెప్పమంటే చేతకాదు కానీ బడ్జెట్ పేరు చెప్పి అసెంబ్లీలో తీర్మానం పెడతారా? అని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా కిషన్ రెడ్డి తన అక్కసునంతా ఇలా వెళ్లగక్కారు. అసలు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారా లేదా అన్నదానికి మాత్రం సమాధానం చెప్పలేకపోయారు. బయ్యారం ఉక్కు విషయంలో అక్కడ లభించే ఐరన్ ఓర్ నాణ్యత అంత బాగాలేదని నిపుణులు చెప్పారని మెల్లగా సెలవిచ్చారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దేశ భవిష్యత్తుకు సంబంధించిన అనేక రకాల కార్యక్రమాలను పొందుపర్చారని అన్నారు. నిజాంగా రోగమొకటి అయితే మందు మరోటి అన్నట్లుగా కిషన్ రెడ్డి సమాధానం ఉంది. ఇలాంటి సమాధానాలతో ప్రజలను మభ్యపెట్ట లేమని కేంద్రమంత్రి గుర్తించివుంటే బాగుండేది. ఇక అసెంబ్లీలో పార్టీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అయితే తీర్మానం తప్పని, వాకౌట్ చేశారు. అసెంబ్లీలో చర్చ పెట్టి తీర్మానాలు చేయడం తప్పని అన్నారు. పార్టీ ఆదేశాలతో ఆయన కూడా నిజాలు మాట్లాడలేక పోయారు. కేటాయింపులపై నిర్మలా సీతారామన్ కూడా తన అక్కసు వెళ్లగక్కారు. బడ్టెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ఎలా ప్రస్తావిస్తామన్న కొత్త వాదనను ప్రకటిం చారు. బడ్జెట్ అనేది అంకెల కూర్పు లేదా కేంద్ర ప్రభుత్వ శాఖల వారీ కేటాయింపుల వ్యవహారం మాత్రమే కాదు. అది కేంద్ర ప్రభుత్వ వ్యవహారశైలికి, భవిష్యత్ దార్శనికతకు సంకేతం. ఆ రకంగా రాబోయే ఐదేళ్లు తెలంగాణ పట్ల మోదీ ప్రభుత్వ తీరు ఎలా ఉంటుందనడానికి ఈ బడ్జెట్ ద్వారా స్పష్టం అయ్యింది. బడ్జెట్ అనంతరం జరిగిన చర్చల్లో బీజేపీ నాయకుల వాదన అత్యంత పేలవంగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్రాల వారీ కేటాయింపులు కాదు, శాఖల వారి కేటాయింపులు అని సమర్థించుకోవడం దాటవేత వ్యవహారంగా చూడాలి. తెలంగాణ గురించి అడిగితే డొంక తిరుగుడు సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు.విభజన చట్టం గురించి ప్రస్తావిస్తూ ఏపీ గురించి మాట్లాడిన కేంద్ర ఆర్థికమంత్రి తెలంగాణ వెనుకబడిన ప్రాంతాల గురించి ఎందుకు మాట్లాడలేదంటే సమాధానం రాదు. బిహార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు ఎందుకిచ్చారో..ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో దేశమంతటికీ అర్థమైంది. నితీష్‌కుమార్, చంద్రబాబు నాయుడు దయాదాక్షిణ్యాల మీద మోడీ పదవి, పరువు నిలబడి ఉంది. ఆ విషయం బీజేపీ నాయకత్వానికి బాగా తెలుసు. అందుకే ఈ అదనపు వడ్డింపులు అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. బీజేపీ గత వైఖరికీ నేటి పరిస్థితికీ ఉన్న తేడాను స్పష్టం చేసింది.తనకు తిరుగులేదని చాటుకున్న మోడీ ఇప్పుడు పిల్లిలాగా అణగిమణగి ఉండాల్సిందేనన్న విషయం బడ్జెట్ నిరూపించింది. ఈ విషయంలో నిజాలు అంగీకరించకుండా బిజెపి నేతలు ఇంకెంతో కాలం ఎదురుదాడికి దిగలేరు. దిగితే ప్రజలు ఎక్కడో ఒకచోట కర్రుకాల్చి వాతపెదతారని గుర్తించాలి. నిధులు కేటాయింపు అన్నది పార్టీల వ్యవహారం కాదు. అభివృద్ధి అన్నది ప్రజలకు సంబంధించినదిగా చూడాలి.

# రాష్ట్ర ప్రయోజనాలకోసం ఉమ్మడి పోరాటం

**రాజకీయాలకు అతీతంగా కలసి నడవాల్సిందే**
**తెలంగాణ అభివృద్ధి ఎజెండగా ముందుకు సాగాలి**

**హైదరాబాద్,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ప్రజా ప్రయోజనాల కోసం అంతా కలసికట్టుగా పోరాడుదా మని అసెంబ్లీలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు జ్ఞానోదయం కావాలి. తమిళనాడు లాగా ప్రయోజనాల విషయంలో కలసికట్టుగా పోరాడాలి. రాజకీయ విబేదాలను పక్కన పెట్టి పోరాడాలి. ఇప్పటికైనా తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి. రాజకీయాల కతీతంగా, జీ హుజూర్ రాజకీయాలు పక్కన పెట్టి, రాష్ట్ర అవసరాల కోసం స్వార్థంతో పట్టుదలగా కృషి చేయాలి. అప్పుడే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. నిధుల కేటాయింపులు జరుగుతాయి. ఈ బడ్జెట్ తెలంగాణను విస్మరించిందన్న విసయాన్ని ముందుగా అన్ని పార్టీలో రాజకీయాలకు అతీతంగా అంగీకరిం చాల్సిందే. తెలంగాణకు సంబంధించి ప్రత్యేక కేటాయింపుల విషయంలో పూర్తిగా నిరాశ కల్పించింద నడంలోసందేహం లేదు. ఏపీకి అదనంగా నిధులు ఇచ్చినందుకు అభ్యంతరం లేదు. ఎపిని ఆదుకోవాల్సిందే. అదే సందర్భంలో తెలంగాణను కూడా ఆదుకోవాల్సిందే. విలీన మండలాలపైనా ఎలాంటి ప్రతిపాదనా ప్రకటించలేదు. బడ్జెట్ సందర్భంగా ఏపీకి చెందిన కేందరమంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ఎంపీలు వాళ్ళ రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులు చంద్రబాబునాయుడు సమర్థతో తెచ్చారని చెప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు కూడా ఈ రాష్ట్రానికి సంబంధించి కేంద్రమంత్రులు, అధికార పార్టీ ఎంపీలు మాట్లాడాలని కోరుకోగలగాలి. మేమంతా సమర్థంగా సమిష్టిగా పోరాడి నిధులు తెచ్చుకోగలిగామని చెప్పుకోవాలి. బండి సంజయ్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కేటాయింపుల్లో అన్యాయం గురించి ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ తరహాలో బిజెపి కూడా తమ విధానం ప్రకటించాలి. తెలంగాణ వారిగా మనమంతా ప్రశ్నించాల్సిందే. పెదవి విప్పక పోతే నష్టం జరుగుతూనే ఉంటుంది. రాష్ట్ర ప్రయోజనాలను, ప్రత్యేకించి రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటినందున హామీలపై పోరాడాల్సిందే. కేంద్రమంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఉండి కూడా, ఈసారి తెలంగాణ నుంచి బీజేపీకి ఎన్నడూ లేనంత ఆదరణ దొరికినా కూడా కేంద్రమంత్రులు, ఎంపిలు మాట్లాడకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ఎనిమిదిమంది ఎంపీలను గెలిపించిన ప్రజలు గర్వపడేలా ఎంపీలు ప్రత్యేకంగా తమ రాష్ట్రానికి ఏమైనా సాధించారో చెప్పడలగాలి. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పన్నుల్లో వాటా రావడం వేరు. కేంద్ర ప్రాయోజిత పథకాలు ఎవరున్నా లేకున్నా వస్తాయి. కానీ కేటాయింపుల్లో మాత్రం పోరాడాల్సిందే. కేంద్ర వ్యవహారశైలి, తెలంగాణ పట్ల వారి వైఖరి ఈ ఒక్క బడ్జెట్‌తో స్పష్టం అయ్యింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంతో సఖ్యత నెరపలేదని అంటున్న వారు.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సఖ్యతగా ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో కిషన్ రెడ్డి లాంటి వారు చెప్పాలి.



సిఎం, మంత్రులు కలసికట్టుగా పలువరు వినతిపత్రాలు సమర్పించినా లాభం లేకుండా పోయింది. అందుకే ఇప్పడు కేంద్రంపై పోరాటంలో రాజకీయాలు అతీతంగా కలిసి రావాలని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు సరైనదిగానే భావించాలి. రేవంత్‌రెడ్డి ఇప్పుడు దక్షిణాది ప్రస్తావన తెచ్చి, మిగతా రాష్ట్రాలకు జరుగుతున్న విసయాన్ని దేశం దృష్టికి తెచ్చారు. ఇవన్నీ ఇలావుంటే ఘనంగగా చెప్పుకుంటున్న బడ్జెట్ ద్వారా ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. వికసిత భారత్‌లో ప్రతిరోజూ ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించే ప్రయత్నాలపై మాట్లాడలేదు. మొత్తంగా రాష్ట్ర ప్రయోజాల విషయంలో అంతా ఒక్కటే అన్న నినాదం రావాలి. కాలసి పోరాడాలి. అప్పుడే మన ప్రయోజనాలు నెరవేరుతాయి.

# కొత్త టర్న్ తీసుకోబోతున్న జగన్ రాజకీయం

**ఇండియాకూటమిలో చేరిక దిశగా అడుగులు**
**అనివార్యంగా కాంగ్రెస్ వెంట నడవక తప్పనిస్థితి**
**ఢిల్లీ ధర్నాతో ఇండియా కూటమికి మరింత చేరువ**

**అమరావతి,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో చేపట్టిన ధర్నా రాజకీయంగా కొత్త టర్న్ తీసుకుంటుందనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ కూటమికి జగన్ దగ్గరవుతున్నారనడానికి ఢిల్లీ ధర్నా రుజువు చేయబోతున్నారు. ఇప్పుడున్న పరిస్థితిఉల్లో బిజెపి లేదా కాంగ్రెస్ కూటామిల్లో ఏదో ఒకదాంట్లో ఉండని పరిస్థితి ఏర్పడింది. బిజెపి కూటమిలో చంద్రబాబు చేరారు కనుక జగన్ కాంగ్రెస్ కూటమిలో అనివార్యంగా చేరాల్సిందే. రాజకీయంగా మనుగడ సాగించాలంటే ఇది తప్పదు. ధర్నాకు ఇండీ కూటమి నేతలంతా ఏకపక్షంగా మద్దతు పలికారు. షర్మిల ఫీల్ అవుతుందనో మరో కారణమో కానీ కాంగ్రెస్ నుంచి

మాత్రం ఎవరూ రాలేదు. కానీ కూటమి నుంచి నేతలంతా వచ్చారంటే.. వ్యూహాత్మకమేనని అనుకోవచ్చు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ముందు మరో దారి లేదు. ఆయన ఖచ్చితంగా ఇండీ కూటమి దారిలో వెళ్లాలి. బీజేపీకి మద్దతుగా ఇక ఎంత మాత్రం ఉండే అవకాశం లేదు. ఎందుకంటే .. కష్టాల్లో ఇంతగా మద్దతుగా ఉన్న ఇండీ కూటమిని కాదని బీజేపీ దగ్గరకు వస్తే అటు బీజేపీ అనుమానిస్తుంది.. ఇటు కాంగ్రెస్ కూటమి ఆగ్రహిస్తుంది. అందుకే జగన్ అన్నీ ఆలోచించుకునే ఇండీ కూటమి నేతల్ని ధర్నాకు మద్దతుగా ఉండాలని ఆహ్వానించినట్లుగా భావిస్తున్నారు. ఇండియా కూటమిలో చేరాలని జగన్మోహన్ రెడ్డిని సంఘీభావం తెలియచేయడానికి వచ్చిన పార్టీల నేతలంతా ఆహ్వానించారు. దీనిపై జగన్ స్పందన ఏమిటన్నదానిపై స్పష్టత లేదు కానీ ఆయన గతంలోలా బీజేపీకి మద్దతు పలికే అవకాశం లేదు.



2014 నుంచి జగన్ బీజేపీకి మద్దతుగానే ఉన్నారు. 2014లో ఎన్డీఏ కూటమిలో టీడీపీ ఉన్నప్పటికీ ఆయన పరోక్షంగా బీజేపీతో సంబంధాలు కొనసాగించారు. ఈ కారణంగా బీజేపీ, టీడీపీ మధ్య అభిప్రాయభేదాలు వచ్చి .. చంద్రబాబు కూటమి నుంచి బయటకు వచ్చారు. చంద్రబాబు బీజేపీకి పరోక్షంగా పూర్తి స్థాయిలో మద్దతుగా ఉండగలరు కానీ బీజేపీతో పొత్తులు పెట్టుకోలేరు. ఎందుకంటే ఆయన ఓటు బ్యాంక్ పూర్తిగా దళిత, ముస్లింలు, బీజేపీతో పరోక్షంగా స్నేహాన్ని మరో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల వారు సమర్థించి ఓట్లు వేసి ఉండవచ్చు కానీ నేరుగా పొత్తులు పెట్టుకుంటే మాత్రం ఓటు వేయరు. అందుకే నేరుగా ఎన్డీఏ కూటమిలో చేరేందుకు ఆయన వెనుకాడారు. ఇప్పుడు ఇండీ కూటమికి దగ్గరవుతుతున్నారు. ఇండీ కూటమి ఆయనకు ఓటు బ్యాంక్ పరంగా సేఫ్. కానీ బీజేపీని కాదంటే జరగబోయే పరిణామాల్ని ఎదుర్కోవడం కష్టమని ఇంత కాలం ఆయన ఆ పార్టీ పట్ల భయభక్తులతో ఉన్నారని అనుకోవచ్చు. కానీ ఢిల్లీ ధర్నా తర్వాత ఆయన అనివార్యంగా ఇండియా కూటమితో నడవక తప్పదు. కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతిస్తామని గతంలో జగన్ ప్రకటించారు. అయితే ఇక ముందు ఎలాంటి అంశమైనా వైసీపీ తరపున ఆయన వ్యతిరేకించాల్సిందే. లేకపోతే బీజేపీతో సంబంధాలు కొనసాగుతున్నాయని ఇండి కూటమి నేతలు అనుకుంటారు. కేంద్రంలో బీజేపీపై పోరాటంలో ఇండీ కూటమికి జగన్ మద్దతు ప్రకటించకపోతే.. ఆయనకు ఇక ఏ విషయంలోనూ ఆ వైపు నుంచి సపోర్టు రాదు. ఇప్పుడు మద్దతు ప్రకటించినందుకు వారు చింతించే అవకాశం ఉంది. ఎన్డీఏ కూటమి వైపు నుంచి ఆయన ఎలాగూ సపోర్టు రాదు. కూటమిలో టీడీపీ, జనసేన ఉంటాయి. అయితే బీజేపీతో ఆయన పరోక్ష సంబంధాలను కొనసాగించవచ్చు. కానీ దాని వల్ల ఆయనకు ఎంత లాభం జరుగుతుందో అంచనా వేయడం కష్టమే. అంటే.. ఢిల్లీ ధర్నాలో తనకు సంఘీభావం తెలిపిన ఇండీ కూటమిని కాదని.. ఆయన బీజేపీకే మద్దతుగా ఉంటానని వెళ్తే.. రెంటికి చెడ్డ రేవడి అవుతారు. ఢిల్లీలో ధర్నా చేయాలని జాతీయ పార్టీల మద్దతు కోరాలని జగన్ ఎందుకు అనుకున్నారో కానీ.. ఇప్పుడు ఆయన ఇరుక్కుపోయారని వైసీపీ నేతలు భావిస్తున్నారు. ఏపీలో ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వం. ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండి కూటమి నేతల్ని పిలిచి ధర్నా చేశారు. కాబట్టి ఆయనను బీజేపీ ఎంత మాత్రం ఇక ఆదరించదు. పైగా .. చంద్రబాబు ప్రభుత్వంపై .. జాతీయ స్థాయి నేతల్ని పిలిచి చెప్పాల్సిన అవసరం లేదు. రాష్ట్ర స్థాయిలో పోరాడవచ్చు. కానీ జగన్ ఢిల్లీ ధర్నా ఎ÷--లాన్ చేసుకున్నారు. ఇప్పుడు ఖచ్చితంగా ఆయన ఓ స్టాండ్ తీసుకోవాల్సిన సమయం వచ్చింది. ఎన్నికలు ముగిసి రెండు నెలలే కాబట్టి.. దాదాపుగా ఇంకా నాలుగున్నరేళ్లకుపైగానే ఆయన బీజేపీ కి వ్యతిరేకంగా పోరాడాల్సి ఉంటుంది. ఇప్పుడు ఆయన వెనక్కి తగ్గలేరు.

# యువతకు కాగడా అందించే తరుణం

**అధ్యక్ష బరినుంచి తప్పకోవడంపై బైడెన్ వివరణ**
**దేశం కోసమే తన నిర్ణమని వివరణ**

**వాషింగ్టన్,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు-2024 రేసు నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించిన అనంతరం ప్రెసిడెంట్ జో బిడెన్ తొలిసారి బుధవారం స్పందించారు. అమెరికా మార్గదర్శకత్వాన్ని యువతరానికి అందిస్తున్నానంటూ ఆయన వ్యాఖ్యానించారు. యువ గళాలకు కాగడాను అందించాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ మేరకు అమెరికన్లను ఉద్దేశించి 'ఓవల్ ఆఫీస్' నుంచి ఆయన చారిత్రాత్మకమైన ప్రసంగం చేశారు. డెమొక్రాటిక్ పార్టీని, దేశాన్ని ఏకం చేసేందుకే తాను 2024 ఎన్నికల నుంచి వైదొలగుతున్నట్టు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్యం సంరక్షణ అన్నింటి కంటే ముఖ్యమైనదని, నవతరానికి కాగడాను అందించడమే ఉత్తమ మార్గం అని తాను నిర్ణయించుకున్నానని, అమెరికాను ఐక్యం చేయడానికి అదే ఉత్తమ మార్గమని ఆయన అన్నారు. కష్టపడే సామర్థ్యం ఉన్న వైస్ ప్రెసిడెంట్ కమలా హారీస్ డెమొక్రాటిక్ పార్టీ ప్రెసిడెన్షియల్ నామినీగా ఎంపికయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. డొనాల్డ్ ట్రంప్‌తో పోల్ డిబేట్‌లో జో బైడెన్ వెనుకబడడం, ఆ తర్వాత ట్రంప్‌పై హత్యాయత్నం నేపథ్యంలో ఎన్నికల రేసు నుంచి తప్పుకో వాలంటూ డెమొక్రాటిక్ శ్రేణులు బైడెన్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చాయి. దాదాపు రెండు వారాల తర్వాత ఆయన రేసు నుంచి వైదొలిగారు. దీంతో భారతీయ మూలాలు ఉన్న కమలా హ్యారీస్ రేసులోకి వచ్చిన విషయం తెలిసిందే. అమెరికా రాజకీయాల్లో ప్రతీకారాలకు ముగింపు పలకాలని, దేశం కంటే ఏ నియంతృత్వం, నిరంకుశం ఎక్కువ కాదు అంటూ బైడెన్ పవర్ ఫుల్ ప్రసంగం ఇచ్చారు. యువ గళాలకు, సరికొత్త నేతలకు సమయం సమయం ఆసన్నమైందని, ఆ సమయం ఇదేనని అన్నారు. కాగా జీవితంలో అత్యంత కీలక ప్రసంగం చేస్తున్న సమయంలో ఆయన కుటుంబ సభ్యులు ఓవల్ కార్యాలయంలో ఆయన ముందు కూర్చొని విన్నారు. ఆయనకు సపోర్టుగా అక్కడే ఉన్నారు. భార్య జిల్ బైడెన్, కూతురు యాష్లే, కొడుకు హంటర్ ఉన్నారు. ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన వద్దకు వెళ్లి ఆప్యాయంగా చేతులు పట్టుకున్నారు. బిడెన్ మనవరాళ్లు కూడా ఓవల్ ఆఫీస్‌కు వచ్చారు. అధ్యక్షుడు జో బైడెన్ ప్రసంగంపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష నామినీ డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. వండి వార్చిన జో బిడెన్ ఓవల్ ఆఫీస్ ప్రసంగం అర్థమైంది. చాలా చెడ్డగా ఉందని ట్రంప్ అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కాగా అధ్యక్ష ఎన్నికలకు ఫిట్ కాని వ్యక్తి అధ్యక్షుడిగా మాత్రం ఎలా కొనసాగుతారని, వైగొలగాలంటూ రిపబ్లికన్ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అధ్యక్షుడిగా పనిచేయడానికి ఆయన తగినవాడు కాదని అంటున్నారు. విమర్శలకు జో బైడెన్ సమాధానం ఇచ్చారు. తాను కుంటివాడిని కాదని, పదవిలో ఉన్నంత కాలం ఆర్థిక వ్యవస్థ, కీలకమైన విదేశాంగ విధాన సమస్యలపై పని చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో తాను అధ్యక్షుడిగా పని చేయడంపై దృష్టి పెడతానని చెప్పారు.కాగా బిడెన్ లేకుండానే అమెరికా ఎన్నికల ప్రచారం జరుగుతోంది. డెమొక్రాటిక్ పార్టీ నామినీగా కమలా హ్యారీస్‌కు పార్టీ ప్రతినిధుల మద్దతు లభిస్తుండడంతో ఆమె ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు**
**అధికారులు స్పందించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తాం**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్**



**ఆస్పరి, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం సమస్యలకు నిలయంగా మారిందని, విద్యార్థుల సమస్యలను సంక్షేమ శాఖ అధికారులు గాలికి వదిలేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు ఘోరంగా విఫలం చెందాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహానికి గత కొన్ని సంవత్సరాలుగా ఇంచార్జ్ గా, ఇతర వసతి గృహ వార్డెన్ లకు అదనపు బాధ్యతలు అప్పజెప్పా, విద్యార్థులకు సమస్య వస్తే చెప్పుకునేందుకు వార్డెన్ కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, మరీ ముఖ్యంగా మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మత్తులు చేయించడం లేదని వారు అన్నారు. వసతిగృహానికి అవసరమైన కుక్,కమాటి, వాచ్మెన్,ట్యూటర్లు కూడా లేరని, దీంతో విద్యార్థులే వివిధ సందర్భాల్లో ఆ పాత్రలు పోషించి, కాలం వెలదీస్తున్నారని అన్నారు. ఇంఛార్జ్ వార్డెన్ గా బాధ్యతలు నిర్వహించేవారు సుదూర ప్రాంతాలకు సంబంధించిన వారై ఉన్నారని, వారు కేవలం మూడు లేదా ఐదు రోజులకు ఒకసారి వచ్చి సందర్శించి,వెళ్లిపోతున్నారని దీంతో విద్యార్థులు సమస్యలు వచ్చిన తీర్చే నాధుడు లేరని అన్నారు. అంతేకాకుండా వసతిగృహంలో ఫ్యాన్లు, దుప్పట్లు లేకపోవడంతో, క్రిందనే విద్యార్థులు నిద్రిస్తున్నారని అన్నారు. అదేవిధంగా బాలికల వసతి గృహంలో విద్యార్థులకు పహార గోడ లేకపోవడంతో విద్యార్థినీ లకు రక్షణ కరువైందని అన్నారు. కావున తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో ఉన్న బాలుర బాలికల వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, మండల నాయకులు అశోక్,నరేష్,బాబు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించక పోవడంపై చెన్నూరు గ్రామసభలో ప్రజలు ఆగ్రహం





**చెన్నూరు, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో చెన్నూరు బస్టాండు కొత్త రోడ్డు పలు ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంపై చెన్నూరు ప్రత్యేక గ్రామ సభలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నూరు గ్రామపంచాయతీ పార్కు నందు గురువారం ఉదయం పదిన్నర గంటలకు సర్పంచ్ వెంకటసుబ్బయ్య( కళ్యాణ్) అధ్యక్షతన ఓటీ ఎఫ్ పై సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన చెన్నూరు గ్రామానికి చెందిన పెద పల్లె సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు తప్ప మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. చెన్నూరు కొత్త రోడ్డులో రహదారి పక్కన. చెన్నూరు బస్టాండ్ లో టీ అంగళ్లు. మాంసపు దుకాణాలు రోడ్లపై ఉన్నాయని వాటి వల్ల ప్రయాణం చేసే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. కొత్త రోడ్డులో బస్సు సెంటర్ లేకపోవడంతో ప్రయాణికుల కోసం బుడ్డాయి పల్లె గ్రామానికి చెందిన ఆవుల బసిరెడ్డి సిమెంటు బల్లలు వేగా దుకాణదారులు మురికి నీరు వేస్తూ ఉన్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. చెన్నూరు కి చెందిన రెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త రోడ్డులో రహదారి దాటుకోవాలన్న ప్రయాణికులు అనే ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. హైవే అధికారులు ఎటువంటి సదుపాయాలు ఏర్పాటు చేయలేదని దీని కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ. సురేష్ బాబు స్పందిస్తూ కొత్త రోడ్డుపై బస్సెల్టర్ ఏర్పాటుకు హైవే అధికారులు ముందుకు రానిపక్షంలో చెన్నూరు గ్రామపంచాయతీ నిధులతోనే బస్సు షెల్టర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చెన్నూరు కొత్త రోడ్డులోని మాంసం దుకాణదారులకు చెన్నూరు బస్టాండ్ లోనిటీ అంగళ్లు ఇతర దుకాణ దార్లకు నోటీసులు పంపడం జరుగుతుందన్నారు. ప్రజలు మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని ఆరుబయట మలవిసర్జన చేయడం వల్ల వ్యాధులు ప్రభు లే అవకాశం ఉందని ఆయన అన్నారు. త్రాగునీరు. పారిశుద్ధ్యం. వ్యాధులపై చర్చించేందుకే ఓటిఎఫ్ గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సర్పంచ్ వెంకటసుబ్బయ్య.ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్. వినోద్ కుమార్. డ్వాక్రా ఏపీవో గంగాధర్, చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి వీఆర్వో శ్రీనివాసులు సచివాలయ కార్యదర్శి సుప్రియ హెల్త్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు. గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు వరి నారు మల్లు ఆకస్మికంగా పరిశీలన





**చెన్నూరు, జూలై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

జిల్లా వ్యవసాయ అధికారి ఐతే నాగేశ్వరరావు గురువారం చెన్నూరు మండలం ఉప్పరపల్లి. చిన్న మాసపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన వరి నారు మల్లు ను ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ వరి నాట్లు చూసి వరిలో కాలి బాటలు వాటి యొక్క ఉపయోగాలను రైతులకు ఆయన తెలియజేయడం జరిగినది. వరిలో నాటిన తరువాత ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు వెడల్పు కాలిబాటలు తూర్పు పడమర దిశలో తీసుకోవడం వలన తక్కువ ఖర్చుతో 3 నుంచి 4 బస్తాలు దిగుబడి అదనంగా పెరుగుటకు అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. వాన కాలంలో గాలి తూర్పు పడమర దిశలో విస్తుంది కనుక వరి పంటకు గాలి వెలుతురు బాగా సోకి వరి పంట బాగా దుబ్బు చేయడానికి ఉపయోగపడుతుంది అని వివరించారు. అలాగే సుడిదోమ సోకకుండా మొక్క ఆరోగ్యవంతంగా పెరుగుతుంది మరియు రైతులు ఎరువులు వేయుటకు పురుగుమందులు పిచికారికి సులభతరంగా ఉంటుందన్నారు. మరియు ఎలుకల బెడదను కూడా తగ్గించుకోవచ్చును అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే .శ్రీదేవి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్ కుమార్ రెడ్డి మరియు చెన్నూరు చిన్న మాసపల్లి.గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బయోటెక్నాలజీలో షేక్ సమీనకు వైవీయూ డాక్టరేట్

**కడప, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**



యోగి వేమన విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖ పరిశోధకురాలు షేక్ సమీన కు వైవీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. బయోటెక్నాలజీ ప్రొఫెసర్ ఎ. చంద్రశేఖర్ పర్యవేక్షణలో " నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ పద్ధతిని ఉపయోగించి, కొర్రలు యందు దిగుబడిని పెంచేందుకు రికాంభినెంట్ ఇన్‌బ్రీడ్ లైన్స్ " ని అభివృద్ధి చేశారు. ఈ పరిశోధన భారతదేశములో మొదట ఆధునిక జీనోమ్ ఆధారిత పరిశోధన కావడం విశేషం. ఈమె చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వహణాధికారి ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. షేక్ సమీనా రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. జాతీయ సరస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. షేక్ షమీనా డాక్టరేట్ అందుకున్న సందర్భంగా వై వి యు ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, బయోటెక్నాలజీ విభాగ అధిపతి ఆచార్య పి. చంద్రమతి శంఖర్, ఆచార్య ఇ.సి. సురేంద్రనాథరెడ్డి, బోధన, బోధ నేతరి సిబ్బంది పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థులకు కిట్స్ పంపిణి



**యు కొత్తపల్లి, జూలై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల ప్రజాపరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉప్పాడ 2 ( సూరాడ పేట ) స్కూల్లో చదువుతున్న 140 మంది విద్యార్థిని విద్యార్థులకు కిట్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు వారికి స్కూల్ బ్యాగ్ యూనిఫామ్, బెల్ట్, షూ పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధ వహించాలని అదేవిధంగా భవిష్యత్తులో మంచి భవిష్యత్తు తో సమాజంలో మెలగాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ఆచరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరిజాన్ జనసేన పార్టీ నాయకులు గంటా విజయ్ కుమార్ పెద్దలు సూరాడ నాగేశ్వరరావు సూరాడ కృష్ణ మడద రవి సురాడ అప్పారావు తాతారావు అర్జున్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలి - యుటిఎఫ్



**ప్యాపిలి, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో అమలు జరిపిన విద్యారంగ సంస్కరణల ఫలితంగా రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని తద్వారా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని పరిస్థితులు విషమించక ముందే ప్రభుత్వం మేలుకొని పరిస్థితులు చక్కదిద్దాలని కోరుతూ యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,జిల్లా నాయకులు అబ్దుల్ లతీఫ్,మండల శాఖ అధ్యక్షులు కృష్ణా నాయక్ ప్యాపిలి మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్ గారికి విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ నంబర్ 117 రద్దు చేసి జిఓ నంబర్ 53 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలని,ప్రీ ప్రైమరీ తో పాటుగా 1 నుండి 5 తరగతుల వరకు ఒకే పాఠశాలగా నడపాలని అదే విధంగా ఉన్నత పాఠశాలలలో రెండు మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించాలని,ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి పని భారం తగ్గించాలని,మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయుల సర్వీస్ లను రెగ్యులర్ చేయాలని,పాఠశాలలకు రావలసిన అన్ని రకాల గ్రాంట్స్ మంజూరు చేయాలని,విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని, వేసవి సెలవులలో నాడు నేడు,ప్లస్ టూ తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేసినట్లు తెలియచేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నెల్లూరప్ప,రమేష్ నాయుడు,రాజేంద్ర, శాంతి కుమార్,సాలయ్య,అంజనయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య చౌదరి నియామాకానికి ఆమోదం

తిరుమల,జూలై25(పీపుల్స్ మోటివేషన్): తిరుమల, తిరుపతి దేవస్థానం అదనపు ఈవోగా ఐఆర్ఎస్ అధికారి వెంకయ్య చౌదరిని నియమించారు. ఈ మేరకు గురువారం ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చిన వెంకయ్య చౌదరిని ఏపీ కేడర్‌లోకి తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు. జేఈవోగానూ ఆయన విధులు నిర్వహిస్తారని ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇదిలావుంటే తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 73,023 మంది భక్తులు దర్శించుకోగా 26,942 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 17 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి ఆదాయం రూ. 3.98 కోట్లు వచ్చిందన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## కుక్కల దాడుల నుంచి ప్రజలను కాపాడండి: సిపిఐ




**నంద్యాల, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలో కుక్కల దాడుల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ విషయంపై అసిస్టెంట్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ వీధి కుక్కలు చిన్న పిల్లలపై వృద్ధులపై దాడి చేస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్, కార్యదర్శి ధనుంజయ పాల్గొన్నారు.

## మైనర్లకు మరియు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇస్తే సదరు వాహన యజమానుదారులకు శిక్షలు తప్పవు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి పై చర్యలు తప్పవు.. .
రాంగ్ రూట్ లలో వెళ్ళవద్దు,ప్రమాదానికి గురి కావద్దు...
వాహనదారులు తమ భద్రతకు పోలీసుల సూచనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలి.....
జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్





**నంద్యాల, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరం.. ఎవరైనా వాహనదారుడు లేదా తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రైవింగ్ చేస్తూ మైనర్లు పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి, ప్రమాదాలకు కారణమైతే అందుకు పూర్తి బాధ్యత వహనదారుడే వహించాల్సి ఉంటుందన్నారు. ప్రమాదానికి గురైనా ఇన్సూరెన్స్ పొందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. కావున వాహనదారులు మైనర్లకు వాహనాలను ఇవ్వడంలో అప్రమత్తంగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా , రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100కు సమాచారం చేరవేయాలని జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులపై స్పీడ్ గన్స్ తో వేగ నియంత్రణకు కృషి చేయాలన్నారు. డ్రంకన్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి ఉంచామని తెలియజేశారు వీటితో పాటు హెల్మెట్, సీటు బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా, పరిమితికి మించి ప్రయాణీకులు వాహనాల్లో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చున్నారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు, సూచనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా సురక్షితంగా గమ్యం చేరాలని, ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఈ సంధర్బంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పశువుల కొట్టంలోకి దూసుకెళ్లిన బస్సు

**ఆదిలాబాద్,జూలై25(పీపుల్స్ మోటివేషన్):** తెలంగాణ రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పశువుల కొట్టంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దాదాపు 20 మంది ప్రయాణికులకు గాయాలైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో కరంజీ (టి) నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న బస్సు ఆర్లీ(టి) గ్రామంలోకి రాగానే అదుపుతప్పి బస్సు రోడ్డు పక్కనే ఉన్న బక్కి ఆనిల్ అనే రైతు కొట్టంలోకి దూసుకెళ్లి.. కట్టేసి ఉన్న ఎద్దును ఢీ కొట్టింది. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉండగా.. చాలా మందికి గాయాలు అయినట్లు చెబుతున్నారు. ఇక గాయాలు అయిన వారిని వెంటనే ఆస్పత్రికి కూడా తీసుకెళ్లారట. ఈ

# సముద్రానికి అడ్డుగట్టుకి రంగం సిద్ధం






### మత్స్యకార నాయకుల అభిప్రాయ సేకరణ

**యు కొత్తపల్లి, జూలై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉప్పాడ కు ఒక చరిత్ర ఉంది మనకు గుర్తు వచ్చేది ఉప్పాడ పట్టు చీరలు , ఉప్పు చేప ఇదే ప్రాంతం నుండి మత్స్య సంపద వ్యాపారం ఇవి ఈ ప్రాంతం లో తయారవుతాయి అటువంటిది గత 20 సంవత్సరాలుగా సముద్రం కోత కు గురవడంతో రోజురోజుకు సముద్రం ముందుకు రావడం జరుగుతుంది. దీని నివారణ నిమిత్తం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో 12 కోట్లతో జియో ట్యూబు వేసి సముద్రం ముందుకు రాకుండా కొంతమేర అడ్డుగోట్టు వేశారు . ప్రభుత్వాలు వస్తున్నాయి వాగ్దానాలు చేస్తున్నారు సముద్రం ముందుకు రాకుండా అడ్డుకట్టు వేస్తామని చెబుతున్నారు తప్ప ఆచరణలో పెట్టలేదు. మొన్న ఎన్నికలలో గెలిచిన పిఠాపురం ఎమ్మెల్యే మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని సందర్శించి త్వరలోనే ఈ సమస్యను నెరవేరుస్తామని హామీ చారు. దాని ప్రకారం గురువారం ఉదయం ఉప్పాడ గ్రామ సచివాలయం ప్రాంగణంలో తీరప్రాంత రక్షణకై తీసుకునే చర్యలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నేషనల్ సెంటర్ ఆఫ్ కోస్టల్ రీసెర్చ్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గవర్న మెంట్ ఆఫ్ ఇండియా నుండి సత్య కిరణ్ రాజ్, సుధీర్,ప్రీతి శేఖర్ విచ్చేశారు. తొలుత మత్స్యకార పెద్దల సలహా లు,సూచనలు అడిగి తెలుసుకు న్నారు. కాకినాడ పోర్ట్ లో పెరల్స్ నిర్మాణం చేపట్టడం వల్ల ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలు కోతకు గురవుతున్నా యని ఇప్పటికే మూడు ట్రావెలింగ్ బంగాళాలు, గృహాలతో పాటు రెండు శివాలయాలు ,నాలుగు రామాలయాలు,బడులు,జిరాయితీ భూములు, ఎన్నో కొన్ని వేల గృహాలు సముద్ర గర్భంలో కలిసిపోయాయని మత్స్యకార పెద్దలు తెలిపారు. ఉప్పాడ సముద్ర తీరాన్ని కోత నుండి నివారించాలంటే ముందు పెరల్స్ వద్ద అరికట్టాలని సూచించారు. గతంలో నిర్మించిన జియో ట్యూబ్ కొన్ని సంవత్సరాలు కాసిందని అయితే మా మత్స్యకారులే కొందరు తాళ్లు కట్ చేయడం వలన పూర్తిగా కూషించక పోయిందని సుబ్బారావు మత్స్యకారుడు తెలియజేశారు. తీర ప్రాంతంలో కోతకి గురి కాకుండా ప్రతి 50 మీటర్లకు గోడ కింద నిర్మిం చాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అ యినా తర్వాత మా గ్రామం వచ్చి ఇక్కడ పరిస్థితులు చూసి,ఉప్పాడ గ్రామాన్ని రక్షించేందుకు అడ్డుకట్టు వేసేం దుకు కృషి చేస్తున్నందుకు,మాకు చాలా ఆనందంగా ఉందని పలువురు మత్స్యకార పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలను రక్షించేం దుకు గ్రామంలో ఏకధాటిగా అందరూ కృషి చేస్తామని ఈ సందర్భం గా వచ్చిన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట నారాయణ,పంచాయ తీ కార్యదర్శి శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్,ఉప్పాడ టిడిపి పార్టీ అధ్యక్షులు చోడి పిల్లి ప్రసాద్, టిడిపి నాయకులు సూరాడ నాగేశ్వరరావు సూరాడ రాజు, రాచపల్లి చనపయ్య,జనసేన పార్టీ నాయకులు గంటా విజయ్ కుమార్. మెరుగు జగదీష్ ,సురక్ష హాస్పిటల్ వైద్యులు జ్యోతుల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సంఘం యువకుల ఆత్మీయ అభినందన సమావేశంలో పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల స్థానిక సంజీవనగర్ గేట్ నందుగల అశోక్ ఫ్యామిలీ రెస్టారంట్ నందు బలిజ సంఘ యువకుల ఆత్మీయ సమావేశం బలిజ కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు పాల్గొన్నారు. బలిజ సంఘం నాయకులు %ు% యువకులు ఎన్ఎండి ఫిరోజ్ ని ఘనంగా స్వాగతం పలికారు. తెలుగు రచయిత మరియు కవి కొప్పుల ప్రసాద్ ఎన్ఎండి ఫిరోజ్ ని , రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు ని కవితతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. బలిజ సోదరుల సహాయం ఎప్పటికి మరువనిది అని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ ని ప్రకటించినప్పుడు మొదటిగా మా వెంట నిలబడి కష్టపడి పనిచేసింది బలిజ సంఘం నాయకులేనని గుర్తుచేసుకున్నారు. అంతేకాకుండా 2024 ఎన్నికల్లో ఎన్ఎండి ఫరూక్ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తని నాయకులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎన్ఎండి ఫరూక్ ని , నన్ను తమ కుటుంబ సభ్యులుగా ఆదరించి మాకు దగ్గరుండి ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించిన బలిజ సోదరుల కృషి ఎప్పటికి మర్చిపోలేమన్నారు. గతంలో శిల్పా కుటుంబం వారానికోసారి చుట్టాపుచూపుగా వచ్చి దళారులతో నంద్యాల దోచుకొని డబ్బుల మూటలు వెనకేసుకుంటూ నంద్యాలను 20 ఏళ్లుగా సర్వనాశనం చేశారన్నారు. ఎన్ఎండి ఫరూక్ నాయకత్వంలో నంద్యాలను తిరిగి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని అందుకు మీ అందరి సహాయ సహకారం ఉండాలని బలిజ సంఘ యువతను కోరారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మర్చిపోకుండా గెలిచిన 10 రోజులకే వార్డు వార్డున తిరుగుతూ ప్రజల దగ్గర నుంచి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

నంద్యాల ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేదుర్ల రామచంద్రరావు గారు మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకుంటూ ప్రజలకు సేవ చేసేలా ముందుకు సాగాలని, ఎన్నికలలో కష్టపడి పని చేసిన బలిజ సంఘం యువతను ఈ సందర్భంగా ఆయన అభినందించడం జరిగింది. అనంతరం నిర్వాహకులు ఫిరోజ్ గారిని రామచంద్ర రావు గారిని ఘనంగా సన్మానించి మెమొంటోను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దండే దస్తగిరి, చింటూ , మల్లికార్జున, బుజ్జి మరియు 500 మంది నంద్యాల బలిజ సంఘం యువత పాల్గొన్నారు.

## విశాఖ పాలిటెక్నిక్‌లో మరుగుదొడ్ల సమస్య

### చర్యలు తీసుకోవాలన్న బిజెపి ఎమ్మెల్యే
### సమస్యలు లేకుండా చూస్తామన్న మంత్రి లోకేశ్

**అమరావతి,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలవగానే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభించారు. విశాఖపట్నం పాలిటెక్నిక్ కాలేజీలో మరుగుదొడ్లపై బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు మాట్లాడారు. విశాఖపట్నం పాలిటెక్నిక్ కాలేజీలో సరిపడా మరుగుదొడ్లు ఉన్నాయా అంటే మంత్రి ఉన్నాయని అంటున్నారని.. అయితే పరిస్థితులు వేరుగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వాన్ని తాను దుర్మార్గపు ప్రభుత్వం అన్నందుకు జైలులో పెట్టారని, ఇప్పుడు బెయిల్‌పై ఉన్నట్లు చెప్పారు. తన నియోజకవర్గంలో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీ, ఎమ్మార్వో ఆఫీసు, రైతు బజార్ , ఆర్ అండ్ బీ క్వార్టర్స్‌ను తాకట్టు పెట్టేశారని విష్ణుకుమార్ రాజు తెలిపారు. విశాఖ పాలిటెక్నిక్ కాలేజ్ చాలా ప్రఖ్యాతి గాంచిన కాలేజ్ అని... ఇందులో అన్ని కోర్సులు ఉన్నాయన్నారు. 23 ఎకరాల 38 సెంట్ల విస్తీర్ణంలో కాలేజీ ఉందన్నారు. ఈ మధ్యకాలంలో పిల్లలు మంచినీళ్లు కూడా తాగకుండా కాలేజీలకు, స్కూళ్లకు వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సరైన టాయిలెట్స్ లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. కాలేజీ యాజమాన్యాలు భయపడి అసలు విషయాలను దాచేస్తున్నారని... ఉన్న వాస్తవాలు కూడా చెప్పకపోతే ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజ్‌లో 1169 మంది అబ్బాయిలు చదుకుంటుండగా వారికి 59 టాయిలెట్స్ అవసరం ఉండగా కేవలం 14 మాత్రమే ఉన్నాయన్నారు. అలాగే 538 మంది అమ్మాయిలు చదువుకుంటున్నారని వారికి 27టాయిలెట్స్ అవసరం ఉండగా కేవలం14 టాయిలెట్స్ ఉన్నాయని తెలిపారు. కేవలం పాలిటెక్నిక్ కాలేజీలోనే కాదు... ప్రైవేటు స్కూళ్లలో కూడా ఇదే పరిస్థితి ఉందని.. దీనిపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి సారించాలని విష్ణుకుమార్ రాజు కోరారు. దీనిపై మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ.. విశాఖలోని పాలిటెక్నిక్ కాలేజీలో టాయిలెట్స్ సమస్య ఉందని.. త్వరలోనే ఈ సమస్య లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లుగా వ్యవస్థలు భ్రష్టుపట్టాయని.. వాటిని క్రమంగా సెట్ చేసుకుంటూ వస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. దారి తప్పిన వాటిని సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఒక నెలరోజులు అధికారులకు టైం ఇచ్చామని.. ఈలోగా దారితప్పిన వ్యవస్థను గాడిలో పట్టాలని చెప్పినట్లు తెలిపారు. తప్పకుండా యూనివర్సిటీల దగ్గర నుంచి కేజీల వరకు విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । జులై । 26 । 2024
జనరల్ న్యూస్ 05

# సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన





**టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్**

**జోగులాంబ గద్వాల, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

జోగులాంబ గద్వాల జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా ప్రోగ్రామ్ అధికారి అయిన డాక్టర్ సిద్దప్ప గారి ఆదేశాల మేరకు రాజోళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో రాజోలి మండలము లోని తుమ్మిళ్ళ గ్రామము లో టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ ఆధ్వర్యం లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండగా కీటక జనిత వ్యాధులు కూడా రాకుండా వాటిని నియంత్రించడానికి అలాగే దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి నిర్మూలన చేయాలని చెప్పారు, ప్రతి రోజూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఏ ఎల్ ఓ ఆంటి లార్వా ఆపరేషన్ సర్వే చేసి జ్వరం వచ్చిన వారికి రక్త నమూనాలు సేకరించి మాత్రలు ఇవ్వాలని ఆయన అన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న గుంతలను మట్టి తో పూడ్చి వేయాలని తెలిపారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల చేత మురికి కాలువలో ఉన్న చెత్త చెదారం ను తొలగింపు చేయించారు. తుంగభద్ర నది తీరాన ఉన్న తుమ్మిళ్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది నీటిని వేడి చేసి చల్లారిన తర్వాత త్రాగాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమతెరలు వాడాలని గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఆశా లు రాజేశ్వరి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బేటీ బచావో, బేటీ పడావో పథక లక్ష్యాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి






**లింగ వివక్షతకు తావు లేకుండా పౌరులకు అవగాహన కల్పిద్దాం.**
**ఆడపిల్లను రక్షించండం, చదివించడం, వారి సంక్షేమమే బేటీ బచావో, బేటీ పఢావో పథకం ముఖ్య లక్ష్యం**
**బాల్యవివాహాలు నియంత్రణ పై పూర్తిస్థాయిలో ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలి...**

**ప్యాపిలి, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**


లింగ వివక్ష లేని సమాజం, మహిళా సాధికారత దిశగా భారత ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. గురువారం ప్యాపిలి సరస్వతి శిశు మందిరం పాఠశాల నందు బేటీ బచావో, బేటీ పఢావో, బాల్యవివాహాలు నియంత్రణ, తల్లి బిడ్డల సంరక్షణ వంటి కార్యక్రమాలు అమలపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్ పి డి ఓ సాయి మనోహర్, డిప్యూటీ తాసిల్దార్ మారుతి, ఏ ఎస్ ఐ, సీడీపీఓ లు సమీక్షిస్తూ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ఆడపిల్ల రక్షణ, ఆడపిల్లలను చదివించడం, లింగ పక్షపాతాని కి వ్యతిరేకంగా ప్రజలకి అవగా హన కల్పించడం,బాలికల సంక్షే మ సేవల సామర్థ్యాన్ని మెరుగు పరిచే విధంగా పథకం యొక్క లక్ష్యాన్ని ప్రజలకు తీసుకువెళ్లా లన్నారు. మండలం లో ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా బేటీ బచావో, బేటీ పఢావో, బాల్యవివాహాలు నియంత్రణ, తల్లి బిడ్డల సంరక్షణ అంశాలపై ప్రతి గ్రామంలో వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలం లో బేటి బచావో బేటి బడావో, బాల్య వివాహాలు నియంత్రణపై పాఠశాలల్లో, కమ్యూనిటీ సెంటర్స్ వంటి జన సమూహం గల ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు జరిగే సమాచారం క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి తెలుసుకునే అవకాశం ఉందని, సామాజిక బాధ్యతతో అటువంటి వాటిని బహిర్గతం చేసేలా ప్రతీ ఒక్కరికీ అవగాహనా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విస్తృత ప్రచారంలో భాగంగా టేబుల్ స్టాంప్స్, పోస్టర్స్, కరపత్రాలు, వార్త పత్రికలు, సోషల్ మీడియా వంటి వివిధ మాధ్యమాలు ద్వారా ప్రచారం చేసేవిధంగా చర్య చేపట్టాలన్నారు. గృహ హింస కేసు సంబంధించి వెంటనే ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామ కేంద్రాల్లో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, మహిళా పోలీస్, గ్రామస్థాయి సిబ్బందితో మహిళల, బాలికల రక్షణ, హక్కులకు చెందిన చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. విస్తృత ప్రచారంలో భాగంగా సెమినార్స్, వర్క్ షాప్స్, ఎగ్జిబిషన్స్, ర్యాలీలు, వక్తలు ప్రసంగాలు, ఇతర శాఖల సమన్వయంతో దేవాలయాలు, చర్చి ప్రదేశాల్లో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ప్రదర్శనలు ద్వారా ప్రజలకు ఆ పథకం ద్వారా సాధించిన విజయగాధ లను తెలియజేసే విధంగా ప్రచార కార్యక్రమాలు ఉండాలన్నారు. గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న నెలసరి పనితీరు పై సమీక్షలు పక్కగా నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖా పరంగా నిర్వహిస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను క్యాలెండర్ రూపంలో ముందస్తుగానే నిర్ణయించి ఆయా తేదీల్లో అవగాహన సమావేశాలను నిర్వహించాలన్నారు. అంగన్వాడి, మండల కార్యాలయ కేంద్రాల్లో గల కాలి స్థలాల్లో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, సరస్వతి శిశు మందిరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

**జిల్లాల్లో మలేరియా,డెంగ్యూల ప్రభావం**
**అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక**

**కాకినాడ,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాధితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాటులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.



## ప్రధాన రహదారి పై గొయ్యి

**రాకపోకలకు మండల ప్రజలకు ఇక్కట్లు**
**పనీ అనంతరం గొయ్యిని మరిచిన ఫైబర్ నెట్వర్క్ కాంట్రాక్టర్**



**నెక్కొండ, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

నెక్కొండ నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎదురుగా మార్కెట్ సమీపంలో నడిరోడ్డుపై పెద్ద గుంత నీ మరిచిన ఫైబర్ నెట్వర్క్ నిర్వాహకులు. దీంతో ప్రజలు తీవ్రంగా నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వుడినట్టు వుంది ఈ ఫైబర్ నెట్వర్క్ కాంట్రాక్టర్ పనీ తీరు అంటూ మండల ప్రజలు సదరు కాంట్రాక్ట్ పనీ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఫైబర్ నెట్వర్క్, మరో వైపు మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం, అసలే వర్షాకాలం మూలిగే నక్క పై తాటి ముంజ పడ్డటు తప్పు ఎవరిదైనా ప్రజలకు తప్పని తిప్పలు అంటూ అటూ అధికారుల పై ప్రభుత్వం పై ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. మండలంలో నూతన రోడ్డు ఏర్పడి అతి కొద్ది రోజుల లోనే ఇలాంటి గొయ్యి లు దర్శనం ఇవ్వడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే ఈ గుంతలు యే నిదర్శనం. అర్ అడ్ బి అధికారుల పట్టింపు లేకపోవడమే శోచనీయం గ మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు ఫైబర్ నెట్వర్క్ కాంట్రాక్టర్ పై చర్చలు తీసుకోవాలి అని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరమత్తులు చెప్పట్టి వాహనదారులకు ఇబ్బందులు తల ఎత్తకుండా చూడాలి ఆని నెక్కొండ మండల ప్రజలు కోరుతున్నారు.

## భిన్నత్వంలో ఏకత్వం మనభారతీయ నేపథ్యం

**ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ**



**పత్తికొండ, జులై 25 (పీపుల్స్ మోటివేషన్):-**

"శిక్షా సప్తాహ్ (విద్యా వారం) "కార్యక్రమము లో భాగంగా పత్తికొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ ప్రధానోపధ్యాయురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన చారిత్రక నేపథ్యం అని ఆమె తెలిపారు. మన దేశంలో వివిధ రకాల మతాలు,భాషలు,సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ మనమంతా ఒకే పూల మాలలో ఇమిడిపోయిన వివిధరకాల పూల వలె కలిసి పోవాలని అన్నారు. ఇలాంటి మన గొప్ప సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఒకే స్కూల్లో చదువుకుంటూ, సమదు స్తులు ధరిస్తూ , మధ్యాహ్న భోజన మును ధనిక ,పేద బేధం లేకుండా అందరూ సమానంగా ఒకేచోట కూర్చొని పాఠశాల లో భు జించడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం అని ఆమె తెలియ చేసారు. బాల్య దశలోనే పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భిన్నత్వంలో ఏకత్వం మార్గంలో నడిచే విధంగా టీచర్లు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈసందర్భగా పిల్లలు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలు స్కూల్ కి వెళ్ళని పరిస్థితి

**గెడ్డలోనే గిరిజనులతో కలసి నిరసన**

**అల్లూరి,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

అల్లూరి జిల్లా దేవరాపల్లి, వాలాబు పంచాయతీ చివారు బోర్రచింత గిరిజనులు జల దిగ్బందనంలో చిక్కున్నారని సిపిఎం మండల కార్యదర్శి బిటి దోర పేర్కోన్నారు. గురువారం అతికష్టం మీద గ్రామాన్ని సందర్శించారు. అనంతరం గిరిజనులతో కలిసి పారుతున్న గెడ్డలో నిరసన తెలిపారు. అనంతరం అయిన మాట్లాడారు. గతవారం రోజులు నుండి కురుస్తున్న వర్షాలకు బోడ్డ గుమ్మి గెడ్డ ఉదృతంగా రావడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జలద్రిగ్బందంలో చిక్కుకోని నిత్యావసర వస్తువులు, విద్యా, వైద్యం అందక ముసలివారు, చిన్న పిల్లలు తీవ్ర అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని పూర్వకాలం నుండి గిరిజనులు పాలకులకు మోరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. గిరిజనులు పట్ల పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. దీంతో గిరిజనుల అభివృద్ధికి ఆమాడ దూరంలో ఉన్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కనిపిస్తున్న పార్టీల నాయకులు , గిరిజనులు కష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు కనిపించడం లెదన్నారు. అడవిలో జంతువులపై ఉన్న ప్రేమ కూడా గిరిజనులపై లెదన్నారు. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జలద్రిగ్బందలో చిక్కుకున్న గిరిజనులను ఆదుకోవాలని దోర డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మడుగు మచిరాజు, టుకూరు రాములు, ముర్ల పైడితల్లి, నూకరాజు, దేవరాజు, భీమరాజు, గణెళిష్, గ్రామ పెద్దలతో సహా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

**విజయనగరంలో సిపిఎం రాస్తారోకో**




**విజయనగరం,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద బ్జడెట్ కేటాయింపులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, తెలుగు ఆడపడుచు అయిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలసీతారామన్ రాష్ట్రానికి కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారన్నారు. విభజన చట్టంలోని అంశాలను నెరవేరుస్తామని చెప్పడం తప్ప ఎటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. పోలవరానికి నిధులు లేవు, ఉత్తరాంధ్ర సుజలస్రవంతికి నిధులు కేటాయింపు లేదు, రైల్వే జోన్ ప్రస్తావన లేదు, జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయింపు లేదు, అమరావతి నిర్మాణానికి ప్రకటించిన 15 వెల కోట్లు ప్రపంచ బ్యాంక్ అప్పుకింద చెప్పడం దుర్మార్గమన్నారు. ఎటువంటి నిధులు కేటాయించకుండా కేంద్రం బ్జడెట్ పెడితే రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయింపులు చేయకుండా కేటాయిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మరోసారి బిజెపి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం విధానాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తగిన నిధులు కేటాయింపులు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో సిపిఎం నాయకులు ఏ.జగన్మోహన్, పి.రమణమ్మ, బి.రమణ, యు ఎస్ రవికుమార్, సి హెచ్ వెంకటేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇష్టం లేని పెళ్లి చేశారని ఆక్రోశం

**వదిన ఇద్దరు కుమార్తెల హత్య**
**అనంతరం యువకుడి ఆత్మహత్య**

**తిరుపతి,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

తిరుపతి పట్టణంలో దారుణం జరిగింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని అన్న భార్య, ఇద్దరు కుమార్తెలను హత్యచేసి మరిది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన పట్టణంలోని పద్మావతి నగర్‌లో చోటు చేసుకుంది. నెల్లూరుకు చెందిన గుడిమెట్ల తిరిపిదాస్ అనే వ్యక్తి రెండేళ్ల కిందట తిరుపతికి వచ్చి పద్మావతి నగర్‌లో భార్య సునీత, ఇద్దరు పిల్లలు దేవిశ్రీ, నీరజ తో కలిసి నివాసం ఉంటున్నాడు. ప్రైవేట్ ఉద్యోగం చేసే తిరిపిదాస్‌కు మోహన్ అనే తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడికి 2019లో అన్నావదినలు వివాహం జరిపించారు. వివాదాల నేపథ్యంలో 2021లో మోహన్‌ను విడిచి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తనకు ఇష్టం లేని పెళ్లి చేశావంటూ తరుచూ అన్నతో గొడవ పడ్డ మోహన్ నిన్న రాత్రి వదినను, ఇద్దరు పిల్లలను గొంతుకోసం చంపి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటికి వచ్చి చూసిన అన్న తిరిపిదాస్ లోపలి దృశ్యాలను చూసి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో స్థానిక పోలీసులు, ఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ రవిమనోహరాచారి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ వెల్లడించారు.

# అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

**హైదరాబాద్,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగు పెట్టించేలా..వ్యవసాయాన్ని గాడిలో పెట్టించేలా...అనేక రంగాలను భ్రష్టు పట్టించి, అప్పులు చేసిన తెలంగాణను తలెత్తుకునేలా చేసేలా...కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి వార్షిక బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీకి సమర్పించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో దివాళా తీయించిన క్రమంలో మళ్లీ పట్టాలకు ఎక్కించేలా ప్రభుత్వం పూనుకుందని చెబుతూ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మండలిలో మంత్రి శ్రీదర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఎన్నికలు ముగిసి, కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత.. కేటాయింపులు ఏవీ లేకపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆరుగ్యారెంటీల అమలు, ఇచ్చిన హామీలు పూర్తి చేయడం, అన్నిరంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రకటిస్తూ..డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెట్టారు. రూ.2,91,159కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిలో మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా చెప్పారు. పన్ను ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా 26.216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్‌ను తిరిగి ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికే సింహభాగం ప్రకటించారు. రూ.72,659 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇది రైతుల తలరాతలు మార్చే చరిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశ చరిత్రలో వ్యవసాయరంగానికి ఇది ఒక మైలురాయి అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. రైతు భరోసా సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని, బడ్జెట్‌అంటే.. కేవలం అంకెల సమాహారం కాదు. విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా అంటూ ప్రకటించారు. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. అసమానతలు లేని సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12వేలు అందించే బృహత్తర కార్యక్రమం చేపడతాం అని అన్నారు. పీఎం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. ఆయిల్‌పామ్ రైతులకు అవసరమైన సాయం అందిస్తాం. 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 77,857 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగ్గా.. 23,131 ఎకరాలకు అనుమతులిచ్చాం' అని భట్టి విక్రమార్క చెప్పారు.

# విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

**మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి**
**పలు మార్గాల్లో మెట్రో విస్తరణకు నిధులు**
**మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో మార్పు**

**హైదరాబాద్,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌ను మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను గురువారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి భారీగా రూ.10వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రూ.1,525 కోట్లు, పాతబస్తీ మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్నవారికి కార్యాలయాలకు దగ్గరగా, శాటిలైట్ టౌన్‌షిప్‌ల నిర్మాణాన్ని నగరం చుట్టూ ప్రోత్సహిస్తాం. ఈ టౌన్‌షిప్ లలో సరసమైన ధరల్లో పేద, మధ్యతరగతి వారికి అనుకూలమైన నివాసగృహాల నిర్మాణాలను అందించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం మూడు ట్రాఫిక్ కారిడార్లలో మెట్రో సౌకర్యం ఉంది. వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతో పాటు నగరంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ప్రభుత్వం 78.4 కి.మీ. పొడవున్న 5 అదనపు కారిడార్లను రూ.24,042 కోట్లతో అభివృద్ధి పరుస్తుంది. ఇందులోభాగంగా మెట్రో రైలును పాతనగరానికి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. ప్రస్తుతమున్న కారిడార్లను నాగోలు నుంచి ఎల్.బి.నగర్ వరకు విస్తరిస్తాం. నాగోలు, ఎల్.బి నగర్, చంద్రాయణగుట్ట స్టేషన్లను ఇంటర్ ఛేంజ్ స్టేషన్లగా అభివృద్ధి చేస్తాం. మియాపూర్ నుంచి పటాన్ చెరువుకు, ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలని కూడా ప్రణాళిక సిద్ధం చేశాం. హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు గల ప్రాంతాలను కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తాం. ఔటర్ రింగు రోడ్డును నగర సరిహద్దుగా పరిగణిస్తాం. ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వహణకు ఒక ఏకీకృత సంస్థ ఏర్పాటు. జీహెచ్ఎంసీ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయి. పట్టణ విపత్తులను నివారించడానికి, వాటిని ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం. ఈ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యత హైదరాబాద్ విపత్తు నివారణ, ఆస్తుల పరిరక్షణ సంస్థ చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీ. పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం. నదీ తీర ప్రాంతంలో కొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు, పాత హెరిటేజ్ ప్రాంతాలకు కొత్త సొబగులు అద్దుతామని అన్నారు. మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టులో రిక్రియేషన్ జోన్‌లు, పాదచారుల జోన్‌లు, పీపుల్స్ ప్లాజాలు, చిల్డ్రన్స్ థీమ్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌ల అభివృద్ధి. లండన్ నగరంలో ఉన్న థేమ్స్ నదీ పరివాహక అభివృద్ధి తరహాలో మూవీ అభివృద్ధి. హైదరాబాద్ నగరాభివృద్ధి, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1,500 కోట్లు ప్రతిపాదన చేశారు. హైదరాబాద్ నగర ప్రాధాన్యం దృష్ట్యా నగరాభివృద్ధికి మరింత పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించేందుకు హెచ్‌ఎండిఎ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయించారు. మౌలిక వసతుల కల్పనకు రూ.500 కోట్లు. మెట్రో వాటర్ వర్క్స్‌కి రూ.3,385 కోట్లు ప్రతిపాదన. హైడ్రాకి రూ.200 కోట్లు, ఎయిర్‌పోర్టు వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డు కోసం రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకి రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకి రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ కోసం రూ.50 కోట్లు కేటాయించారు. రీజనల్ రింగ్ రోడ్‌తో అభివృద్ధి మరింత వేగవంతం. ఉత్తర ప్రాంతంలోని 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి- తూప్రాన్ - గజ్వేల్ - చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాంతంలోని 189 కి.మీ.ల పొడవున్న చౌటుప్పల్ -షాద్ నగర్-సంగారెడ్డి రోడ్డును, జాతీయరహదారులుగా ప్రకటించడానికి వీలుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదన. రీజనల్ రింగు రోడ్డు హైదరాబాద్ నగర ఉత్తర-దక్షిణ ప్రాంతాలనూ, తూర్పు-పశ్చిమ ప్రాంతాలనూ కలుపుతూ జాతీయరహదారి నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తామని అన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే ప్రమాణాలను దృష్టిలోఉంచుకొని దీని నిర్మాణానికి తగినంత భూమిని సేకరించే ప్రయత్నం. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా తొలుత నాలుగు లేన్లతో నిర్మించి దానిని ఎనిమిది లేన్ల సామర్థ్యానికి విస్తరణ. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆర్.ఆర్.ఆర్ ఉత్తర ప్రాంత అభివృద్ధికి రూ.13,522 కోట్లు. దక్షిణ ప్రాంతాభివృద్ధికి రూ.12,980 కోట్లు ఖర్చు. దీనికోసం బడ్జెట్‌లో ప్రస్తుతం రూ.1525 కోట్ల ప్రతిపాదన చేశారు.

# ఏపీలో ఐదేళ్లపాటు జగన్ అరాచకం

**కక్షసాధింపుతో విపక్ష నేతలపై కేసులు**
**నిరాఘాటంగా అరాచక, విధ్వంస పాలన**
**యధేచ్ఛగా హత్యలు, అత్యాచారాలు, దాడులు, దోపిడీలు**
**బాధితుల్లో కోడెల, రఘురామ, పవన్,అచ్చెన్న, అయ్యన్న,అనిత**
**రఘురామ టార్చర్ చూసి జగన్ పైశాచికానందం**
**అసెంబ్లీ వేదికగా అక్రమ వేధింపు కేసుల చిట్టా విడుదల**
**శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూలై25(పీపుల్స్ మోటివేషన్):**

హింస, నేరప్రవృతి గల జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో అర్హత లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మెరుగైన సమాజం రావాలంటే మంచి రాజకీయ వేత్తలు అధికారంలో ఉండాలని వెల్లడించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నాలుగోరోజున ఆయన అసెంబ్లీ లో శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచక , విధ్వంస పాలన కొనసాగిందని, శాంతి భద్రతలు కరువయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఐదేండ్ల వైఎస్ జగన్ పాలనలో జరిగిన హత్యలు, అత్యాచారాలు, దాడులు, దోపిడీలు, నేరాలకు సంబంధించిన అంశాలను చంద్రబాబు స్లైడ్‌ల ద్వారా వివరించారు. ప్రజాప్రతినిధులను కూడా ఎవరినీ వదలలేదని ఆరోపించారు. జగన్ హయాంలో కేసులకు గురైన వారిని ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పెద్ద సంఖ్యలో పంపించారని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులందరిపైన కేసులు పెట్టి హింసించారని తెలిపారు.కోడెల శివప్రసాద్ , రఘురామకృష్ణంరాజు, పవన్‌కల్యాణ్,అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు తదితరులపై కేసులు పెట్టారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం న్యాయవ్యవస్థను కూడా వదల్లేదని ఆరోపించారు. 2019-24 మధ్య కాలంలో ప్రభుత్వమే హింసను ప్రేరేపించిందని అన్నారు. శాంతి భద్రతలు విఫలమయ్యారని వైసీపీ నేతలు ఢిల్లీలో నిరసన తెలుపడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను సక్రమంగా నిర్వర్తించడంపై పూర్తి బాధ్యత తీసుకుంటుందని చంద్రబాబు ప్రకటించారు. కూటమి పాలనలో నేరాలను పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అరికడతామని స్పష్టం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక తనపై 17 కేసులు పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలీస్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం పూర్తిగా విధ్వంసం చేసిందని మండిపడ్డారు. బాబ్లీ కేసు తప్ప తనపై గతంలో ఎప్పుడూ కేసులు లేవని స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై 7 కేసులు పెట్టారని గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందని విమర్శించారు. కక్ష సాధింపు చర్యలకు గతంలో పోలీసులు ఆయుధంగా మారారని, ప్రభుత్వంతో పోలీసులు కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘించారని అన్నారు.

వైసీపీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్‌లు ఉండవు.. వీఆర్‌లో ఉంచేవారని తెలిపారు. ఐదేళ్లపాటు వీఆర్‌లో ఉన్న అధికారులు కూడా ఉన్నారని అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విపక్ష నేతలను అణచివేసే కుట్ర చేశారన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 60కి పైగా కేసులు పెట్టారని, పల్లా శ్రీనివాసరావు ఇంటిని కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పులివెందులలో పోటీ చేసిన రవీంద్రనాథ్‌ను జైల్లో పెట్టారన్నారు. సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయంటూ.. ధూళిపాళ్ల నరేంద్రను జైలులో పెట్టారని చెప్పారు. ప్రభుత్వ అధికారులపై దాడుల నెపంతో కూన రవికుమార్‌పై కేసు పెట్టారని తెలిపారు.

మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారు. ఫర్నీచర్ దుర్వినియోగం చేశారని దివంగత నేత కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారు. అవమాన భారంతో బతకలేక కోడెల ఆత్మహత్య చేసుకున్నారు. నాటి సీఎం జగన్ ఇంట్లో ఇప్పటికి కూడా ప్రభుత్వ ఫర్నీచర్ ఉంది. వంగలపూడి అనితపై అట్రాసిటీ కేసు పెట్టారు. అయ్యన్న పాత్రుడుపై అట్రాసిటీ, అత్యాచారయత్నం కేసు పెట్టారు. అచ్చెన్నా యుడు ఆరోగ్యం సరిగా లేకున్నా,పైల్ ఆపరేషన్ చేయించుకుని బాధపడుతున్న సంగతి తెలిసీ 600 కి.మీ. వాహనంలో తిప్పారు. రఘురామరాజును లాకప్‌లో చిత్రహింసలు పెట్టారు. రఘురామను సొంత నియోజకవర్గానికి వెళ్లకుండా చేశారు. చిత్రహింసల వీడియో చూసి నాటి సీఎం పైశాచిక ఆనందం పొందారని చంద్రబాబు ధ్వజమెత్తారు. సంబంధం లేకపోయినా పేపర్ లీక్ అయిందని పొంగూరు నారాయణపై కేసు పెట్టారు. న్యాయమూర్తుల పైనా ఫేక్ పోస్ట్‌లు పెట్టారు. టీడీపీ, జనసేన కార్యాలయాల పై దాడులు చేశారు. జై జగన్ అనలేదని తోట చంద్రయ్యను చంపారు. వైసీపీ ప్రభుత్వం అక్రమంగా జీవో1 తీసుకువచ్చింది. టీడీపీ నేతలపై 591 కేసులు పెట్టారు, 162 మందిని అరెస్ట్ చేశారు. మా కార్యకర్తలపై1969 కేసులు పెట్టారు, 2370 మందిని అరెస్ట్ చేశారు. జనసేన నేతలు, కార్యకర్తలపై 206 కేసులు పెట్టారు. సొంత చెల్లి షర్మిలపై కూడా 2 కేసులు నమోదు చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యా యని వైసీపీ నేతలు ఢిల్లీలో నిరసన తెలుపుతున్నారు. లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించడం మా బాధ్యత. తప్పుడు రాజకీయాలు చేస్తే సహించం' అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 2019-24 మధ్య దయనీయంగా మారిన శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు నాయుడు గురువారం అసెంబ్లీశ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..అమరావతికి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చినందుకు 2525మందిని అరెస్టు చేశారని తెలిపారు. న్యాయస్థనం నుంచి దేవస్థానం కార్యక్రమంలో రోడ్డుపై భోజనం చేసేలా చేశారన్నారు. అరసవెల్లి వెళుతుంటే దాడి చేసి అడ్డుకున్నారన్నారు. జగన్ మీటింగ్‌లకు వెళ్లే వారి బ్లాక్ చున్నీలను తీయించి పంపడం ఇలా... ఎన్ని అరాచకాలు చేయాలనుకున్నారో అన్ని చేశారని సీఎం విమర్శించారు. దేవాలయాలపై దాడులు చేశారని అన్నారు. అంతర్వేదిలో రథాన్ని అంటించి కథలు చెప్పారని మండిపడ్డారు. రాముడి తల తీయడం, వెండి సింహాలు దొంగిలించారన్నారు. ఎన్నికల అక్రమాలు, బోగస్ కార్డులు తయారు చేశారన్నారు. స్థానిక ఎన్నికలు అన్ని ఏకగ్రీవం చేసుకున్నారని వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ కమిషనర్ కేంద్రం నుంచి రక్షణ కోరారని సీఎం తెలిపారు. హూ కిల్డ్ బాబాయ్ మొదట హార్ట్‌ఎటాక్ అన్నారని... తరువాత లోకల్ ఎంపీ, గంగిరెడ్డి, జగన్ రోడ్డు జర్నీలో వెళ్లారని.. గ్యాంగ్ ఆర్డర్ తెచ్చారన్నారు. సునీతను కూడా నమ్మించారన్నారు. చివరకు నిందితుడు అని భావిస్తున్న ఎంపీని అరెస్టు కూడా చేయనివ్వలేదని తెలిపారు. కోడికత్తి డ్రామా,గులకరాయి డ్రామాలు ఆడారన్నారు. కల్తీ మద్యం, గంజాయి విషయంలో అప్పటి ముఖ్యమంత్రి ఒక్కరోజు అయినా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. గంజాయిని ఎట్టిపరిస్థితుల్లో నియంత్రణ చేస్తామని స్పష్టం చేశారు. అలవాటు పడ్డవారు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఏజెన్సీలో వారు గంజాయి సాగు చేయ్యొద్దని అడుగుతున్నానన్నారు. నేరస్తులే ముఖ్యమంత్రి అయితే ఏం జరుగుతుందో గత అయిదేళ్లు చూశామన్నారు. చరిత్రలో ఇలాంటి నాయకుడిని ఎప్పుడైనా చూసారా? నేను నలభై అయిదు ఏళ్ళలో ఎవ్వరిని చూడలేదని అన్నారు. కేసులు ఉన్న సభ్యులు ఓసారి లేవాలని సీఎం కోరగా.. పవన్‌కల్యాణ్, నారా లోకేశ్ సహా చాలా మంది తమ స్థానాల్లో నిలుచున్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ రాజకీయ పోరాటం చేసిన అందరిపైనా కేసులు పెట్టారన్నారు. ఎప్పటికీ బయటకు రానీయకూడదనుకున్నారని.. కానీ ప్రజలు నేరుగా అసెంబ్లీ పంపించారని చెప్పారు.రాయలసీమలో ఫ్యాక్షనిజం పోవడానికి తెదేపా హయాంలో చేపట్టిన చర్యలే కారణమని చంద్రబాబు తెలిపారు.'సీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయాలనే దృఢ సంకల్పంతో వెళ్లాం. గతంలో హైదరాబాద్‌లో మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణచివేశాం. మత సామరస్యానికి విఘాతం లేకుండా చేశాం. హైదరాబాద్ అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా మారింది. నాగరిక ప్రపంచంలో వామపక్ష తీవ్రవాదం మంచిది కాదు. గ్రేహౌండ్స్, ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేశాం' అని చంద్రబాబు వివరించారు.


# హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వేటు

**వెనుక భారీ కుట్ర!**




టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. రోహిత్ వారసుడిగా హార్దిక్ పాండ్యా టీ20 సారథ్య బాధ్యతలు చేపడుతాడని అంతా అనుకున్నారు. కానీ కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం హార్దిక్‌ను కాకుండా సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. హార్దిక్ ఫిట్‌నెస్ సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపారు. అయితే అగార్కర్ వివరణపై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వేటుపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చెప్పిన కారణాలు అస్సలు నమ్మశక్యంగా లేవని, ఇతర కారణాలతోనే వేటు వేశారని కృష్ణమాచారి శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీకాంత్ తన యూట్యూబ్‌లో మాట్లాడుతూ.. 'హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని భారత డ్రెస్సింగ్ రూమ్ నుంచి వచ్చిన ఫిర్యాదుతోనే బీసీసీఐ సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చు. బహుశా ఐపీఎల్ 2024 నుంచే ఇది ఆరంభం అయ్యుంటుంది. కెప్టెన్సీ వేటుకు గల కారణం ఫిట్‌నెస్ ఏ మాత్రం కాదు. దీన్ని నేను అంగీకరించను. ఐపీఎల్ 2024 మొత్తం ఆడాడు. బౌలింగ్ కూడా చేశాడు. అయితే అతడు బాగా రాణించలేదన్నది మాత్రం వాస్తవం' అని అన్నారు. 'టీ20 ప్రపంచకప్ 2024లో హార్దిక్ పాండ్యా వైస్ కెప్టెన్. మెగా టోర్నీలో అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు పాండ్యాను కెప్టెన్సీ నుంచి తొలగించడం ఆశ్చర్యానికి గురి చేసింది. సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్ అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయి. అయితే పాండ్యాను తొలగించిన విధానం మాత్రం నచ్చలేదు. అతనికి సూటిగా విషయం చెప్పాల్సింది. ఫిట్‌నెస్ అని కారణాలు చెప్పాల్సింది కాదు. నేను సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా చేశాను. ఏ ఆటగాడికైనా సరైన వివరణ ఇవ్వాలి' అని కృష్ణమాచారి శ్రీకాంత్ చెప్పుకొచ్చారు.

## బీసీసీఐని ఒప్పించండి..
## ఐసీసీని వేడుకుంటున్న పీసీబీ!




వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. 8 దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ 2025 ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అందించింది. అయితే ఈ టోర్నీలో ఆడుతుందా? లేదా? అనే దానిపై ఇంకా అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్థాన్‌కు పంపాలని బీసీసీఐని ఒప్పించే బాధ్యతను ఐసీసీకి పీసీబీ అప్పగించిందట. భారత జట్టును పాకిస్థాన్‌లో ఆడించాలని విశ్వప్రయత్నాలు చేస్తోందట. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో భారత్ తన మ్యాచ్‌లు ఆడేలా పీసీబీ షెడ్యూల్ రూపొందించింది. అయినా కూడా పాకిస్థాన్‌కు వెళ్లేందుకు బీసీసీఐ సుముఖంగా లేదు. భారత్ ఆడే మ్యాచ్‌లను ఆసియా కప్ మాదిరి వేరే దేశంలో నిర్వహించాలని బీసీసీఐ కోరుతున్నట్లు తెలుస్తోంది. దుబాయ్ లేదా శ్రీలంకల్లో భారత్ మ్యాచ్‌లను నిర్వహించాలని ఐసీసీని బీసీసీఐ వర్గాలు అడిగాయట. బీసీసీఐ విన్నపంపై ఐసీసీ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. బీసీసీఐ కాదు.. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తేనే టీమిండియా పాకిస్థాన్‌కు వెళుతుందన్న విషయం తెలిసిందే. తాజాగా కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన బడ్జెట్, షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించినట్లు పీసీబీ వర్గాలు తెలిపాయి. ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఫైనలైజ్ చేయడం ఇప్పుడు ఐసీసీ చేతిలోనే ఉంది. ఒకవేళ టోర్నీని హైబ్రిడ్ విధానంలో వేరే దేశంలో నిర్వహించాల్సి వస్తే.. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఐసీసీ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. భారత జట్టు మ్యాచ్‌లు వేరే దేశంలో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడితే.. అందుకు అవసరమైన నిధులను పీసీబీకి కేటాయించేందుకు సిద్ధంగా ఉందట.

## బ్రియాన్ లారా క్షమాపణలు చెప్పాల్సిందే



వెస్టిండీస్ మాజీ కెప్టెన్ బ్రియాన్ లారాకు సంబంధించి కొత్త వివాదం తెరపైకి వచ్చింది. ఇద్దరు మాజీ క్రికెటర్లు వివ్ రిచర్డ్స్, కార్ల్ హూపర్‌లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. దీంతో బ్రియాన్ లారాకు వ్యతిరేకంగా వివ్ రిచర్డ్స్ విమర్శలు గుప్పించారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి, బ్రియాన్ లారా తను రాసిన పుస్తకం 'లారా, ది ఇంగ్లాండ్ క్రానికల్స్'తో ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. ఈ పుస్తకంలో, అతను ఇద్దరు మాజీ వెస్టిండీస్ ఆటగాళ్ళు, వివ్ రిచర్డ్స్, కార్ల్ హూపర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. అయితే ఈ విషయం ఈ ఇద్దరు క్రికెటర్లకు అస్సలు నచ్చలేదు. బ్రియాన్ లారా తన పుస్తకంలో కార్ల్ హూపర్‌పై వివ్ రిచర్డ్స్ చాలా దూకుడుగా ప్రవర్తించాడని, అతనిని వేధించేవాడని ఆరోపించారు. ఇది కాకుండా, రిచర్డ్స్ తనను 3 వారాలకు ఒకసారి వేధించేవాడని లారా తెలిపాడు. ఈ మేరకు లారా తన పుస్తకంలో రాసుకొచ్చాడు. వివ్ రిచర్డ్స్ ప్రతి మూడు వారాలకు నన్ను ఏడిపించేవాడు. ప్రతి వారం కార్ల్ హాపర్‌ని ఏడిపించేవాడు. వివ్ రిచర్డ్స్ స్వరం చాలా భయానకంగా ఉంటుంది. మీరు మానసికంగా దృఢంగా లేకుంటే, మీరు దానిని మీరే తీసుకోలేరు. అది నాపై ఎప్పుడూ ప్రభావం చూపనప్పటికీ. నేను ఈ విషయాన్ని స్వాగతించాను. కానీ, కార్ల్ హాప్పర్ మాత్రం వివ్ రిచర్డ్స్‌కు దూరంగా ఉన్నాడు. వివ్ రిచర్డ్స్ ఈ ఆరోపణలతో లారాపై కోపంగా ఉన్నారు. వెంటనే తన ప్రకటనపై క్షమాపణ చెప్పాలని బ్రియాన్ లారాను కోరాడు. కార్ల్ హాప్పర్ పట్ల సర్ వివియన్ రిచర్డ్స్ దూకుడుగా ప్రవర్తించాడని చెప్పడం పచ్చి అబద్ధం. ఈ ప్రకటనలు వివ్ రిచర్డ్స్‌ను నేరస్థుడిగా చూపిస్తున్నాయి. బ్రియాన్ లారా ఈ వాదన పూర్తిగా నిరాధారమైనది. అతని ప్రకటనతో ఇద్దరం తీవ్రంగా గాయపడ్డాం. బ్రియాన్ లారా తన ప్రకటనలను బహిరంగంగా ఉపసంహరించుకోవాలని, హృదయపూర్వకంగా క్షమాపణ చెప్పాలని మా డిమాండ్ చేశారు.

# వివాదాలతో మొదలైన ఒలింపిక్ గేమ్స్..



పారిస్ ఒలింపిక్స్ 2024 ప్రారంభమైంది. బుధవారం అంటే జులై 24న అర్జెంటీనా వర్సెస్ మొరాకో మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఏ జట్టు కూడా విజయం సాధించలేకపోయింది. మ్యాచ్‌లో ఒక దశలో అర్జెంటీనా 2-1తో వెనుకంజలో ఉంది. అయితే, మొరాకో సులభంగా గెలుస్తుందని అనిపించింది. మ్యాచ్ ముగిసే సమయానికి అర్జెంటీనా గోల్ చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. అయితే ఈ ఉత్కంఠ ఇక్కడితో ఆగకుండా ప్రేక్షకులు రంగంలోకి దిగి రచ్చ సృష్టించేంత వరకు వెళ్లింది. ఆ తర్వాత వీఏఆర్ సాయంతో చివరి సెకన్లలో చేసిన గోల్‌ను రిఫరీ సమర్థించకపోవడంతో ప్రేక్షకులను మినహాయించి మరో 3 నిమిషాల పాటు మ్యాచ్‌ను నిర్వహించారు. ఆ తర్వాత అర్జెంటీనా గోల్ చేయకపోవడంతో మొరాకో 2-1తో విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి అర్జెంటీనాపై మొరాకోదే పైచేయి అనిపించింది. ఆరంభం నుంచి మొరాకో జట్టు అర్జెంటీనాపై ఆధిక్యంలో ఉంది. మ్యాచ్‌లో ఒకానొక సమయంలో, మొరాకో 2-0 ఆధిక్యంలో ఉంది. అయితే మ్యాచ్ చివరిలో, క్రిస్టియన్ మదీనా అద్భుతమైన గోల్ చేసి అర్జెంటీనాను సమం చేసింది. మ్యాచ్ 2-2తో డ్రాగా ముగియడాన్ని స్టేడియంలో కూర్చున్న మొరాకో అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో కొందరు అభిమానులు మైదానంలోకి దూసుకెళ్లారు. మ్యాచ్ ముగిసిన తర్వాత సంబరాలు చేసుకుంటున్న అర్జెంటీనా ఆటగాళ్లపై మొరాకో అభిమానులు బాటిళ్లు విసిరారు. రెండు జట్లు మైదానం నుంచి బయటికి వెళ్లాలని నిర్ణయించుకున్నాయి. కానీ, మ్యాచ్ పూర్తి కాలేదు. ఒక గంట తర్వాత, నిబంధనల ప్రకారం గోల్ ఆఫ్‌సైడ్‌గా నిర్ణయించారు. చివరి నిమిషంలో అర్జెంటీనా గోల్ అనుమతించలేదు. మ్యాచ్ అధికారులు ఆటగాళ్లను 20 నిమిషాల పాటు విశ్రాంతి ఇచ్చారు. ఆ తర్వాత 3 నిమిషాల గేమ్‌ను ప్రేక్షకులు లేకుండా ఆడారు. ఈ 3 నిమిషాల్లో, అర్జెంటీనా మళ్లీ అద్భుతం చేయడంలో విఫలమైంది. మొరాకో 2 - 1 తేడాతో గెలిచింది. అర్జెంటీనా, ఫుట్‌బాల్ ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ ఆటగాడు లియోనెల్ మెస్సీ ఈ మ్యాచ్ గురించి మాట్లాడుతూ, 'అన్‌బిలీవబుల్' అంటూ చెప్పుకొచ్చాడు. అయితే కోచ్ జేవియర్ మస్చెరానో, 'నా జీవితంలో నేను చూసిన అతిపెద్ద సర్కస్' అంటూ తెలిపాడు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ పారిస్ ఒలింపిక్స్ 2024లో భాగం కాదు. ఎందుకంటే ఒలింపిక్స్‌లో ఫుట్‌బాల్ పోటీలో 23 ఏళ్లలోపు ఆటగాళ్లు మాత్రమే పాల్గొనగలరు. ఇది కాకుండా, ప్రతి జట్టులో ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు ఆడవచ్చు. కానీ, ఒలింపిక్స్‌లో ఆడేందుకు మెస్సీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

## మరోసారి ఐఓసీ సభ్యురాలిగా నీతా అంబానీ!



అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సభ్యురాలిగా రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీతా ముఖేష్ అంబానీ మరోసారి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఐఓసీ 142వ సెషన్ సందర్భంగా 100 శాతం ఓట్లతో నీతాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2016 ఒలింపిక్స్ సందర్భంగా నీతా అంబానీ తొలిసారి ఐఓసీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. మరికొన్ని గంటల్లో పారిస్ 2024 ఒలింపిక్స్ ఆరంభం కానున్నాయి. ఐఓసీ సభ్యురాలిగా ఎన్నికైన నీతా అంబానీ మాట్లాడుతూ.. 'ఐఓసీ సభ్యురాలిగా తిరిగి ఎన్నిక కావడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నా. నాపై నమ్మకముంచిన అధ్యక్షుడు థామస్ బాక్, ఐఓసీలో నా సహచరులందరికీ ధన్యవాదాలు. ఇది కేవలం నా వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు.. ప్రపంచ క్రీడా రంగంలో భారతదేశం ప్రభావం పెరుగుందని గుర్తించడం కూడా. ఈ సంతోషం, గర్వాన్ని నేను ప్రతి భారతీయుడితో పంచుకుంటున్నాను. భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఒలింపిక్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి' అని అన్నారు.


## 14 ఏళ్లకే ఒలింపిక్స్‌లో చోటు సంపాదించిన భారత స్విమ్మర్..



పారిస్ ఒలింపిక్స్ 2024లో పాల్గొనే భారత జట్టులో 117 మంది ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఒలింపిక్ జట్టులో అతి పిన్న వయస్కురాలైన ధినిధి దేశింగు ఒకటి. స్విమ్మర్ ధినిధి కేవలం 14 సంవత్సరాల వయస్సులో అతిపెద్ద క్రీడల వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించనుంది. యూనివర్సాలిటీ కోటా సహాయంతో ధీనిధికి పారిస్ వెళ్ళే అవకాశం వచ్చింది. ఒకప్పుడు నీళ్లలో కాలు పెట్టాలంటే కూడా భయపడే ధినిధి పారిస్ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ధీనిధి కేవలం మూడు సంవత్సరాల వయస్సులో ఈత కొట్టడం మొదలు పెట్టింది. ఆ సమయంలో ధినిధికి మాట్లాడటం కూడా కష్టంగా ఉంది. దానివల్ల ఆమెలో ఆత్మవిశ్వాసం పెరగలేదు. ఈ కారణంగానే కుటుంబం ఎలాగైనా క్రీడల్లో చేర్చాలని నిర్ణయించుకుంది. ధినిధికి మొదట్లో నీటిలోకి వెళ్లడం ఇష్ట పడలేదు. దినిధి తాజాగా ప్రముఖ మీడియాతో మాట్లాడుతూ.., 'నాకు నీరు అస్సలు ఇష్టం లేదు. నేను లోపలికి వెళ్లాలని అనుకోలేదు. నేను నా పాదాలను కూడా కొలనులో ఉంచలేకపోయాను. నాకు చాలా కష్టంగా అనిపించేది. మరుసటి సంవత్సరం వెళ్ళేటప్పటికి ఇంకా నా భయం పోలేదు. నన్ను ప్రశాంతగా ఉండటానికి తల్లిదండ్రులు ఆమెకు ఈత నేర్పించారని కూడా ఆమె తెలిపింది. ఇక్కడి నుంచి ధీనిధి ప్రయాణం మొదలైంది. ధనిధి నుంచి నీటి భయం పోయింది కానీ.. టోర్నీల భయం మాత్రం పోలేదు. తన కుమార్తె ప్రతిభను తాను నమ్ముతానని, అయితే ఆమెలో భయాన్ని తొలగించలేకపోయానని ఆమె తల్లి జెస్సిత చెప్పారు. ప్రతి టోర్నమెంట్‌కు ముందు ఆమె ఒత్తిడిని అనుభవిస్తోంది. దానివల్ల ఆమెకు జ్వరం లేదా వాంతులు ప్రతిసారీ వస్తాయని ఆమె తెలిపింది.ఇకపోతే జాతీయ క్రీడల్లో ధీనిధి ఏడు బంగారు పతకాలు సాధించి, ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలుగా రికార్డ్ సృష్టించింది. 200 మీటర్ల ఫ్రీస్టైల్ లో జాతీయ రికార్డు నెలకొల్పింది. గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో కూడా పాల్గొంది. ఆమె పారిస్ ఒలింపిక్స్‌లో 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో కూడా పాల్గొంటుంది.

## పారిస్ ఒలింపిక్స్ నుంచి షార్లెట్ డుజార్డిన్ నిష్క్రమణ


నాలుగేళ్ల క్రితం జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మూడు సార్లు బంగారు పతకాన్ని సాధించిన బ్రిటీష్ ఒలింపియన్ షార్లెట్ డుజార్డిన్ 2024 పారిస్ ఒలింపిక్స్ నుంచి నిష్క్రమించింది. ఆమె చర్యల పట్ల ఎఫ్ఈఐ యాక్షన్ తీసుకుంది. నాలుగు సంవత్సరాల క్రితం ఆమె శిక్షణా కేంద్రంలో డుజార్డన్.. పదే పదే గుర్రాన్ని కొరడాతో కొట్టిన దృశ్యాలు తాజాగా వైరల్‌గా మారాయి. దీంతో ఆమె విచారణకు గురైంది. ఈ పరిణామాలతో ఆమె తాత్కాలికంగా సస్పెండ్‌కు గురైంది. నెట్టింట వీడియో వైరల్ కావడంతో ఆమె తన చర్యల పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. క్షమాపణ కూడా చెప్పింది. తప్పు జరిగినట్లుగా ఆమె అంగీకరించింది.షార్లెట్ డుజార్డిన్.. పదే పదే గుర్రాన్ని కొరడాతో కొట్టిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. దెబ్బలు తాళలేక గుర్రం తప్పించుకునే ప్రయత్నం చేసింది. తప్పించుకునే ప్రయత్నం చేసినా.. కొడుతూనే ఉంది. ఆమె చర్యలను ఎఫ్ఈఐ తీవ్రంగా తప్పుపట్టింది. దీంతో ఆమెను జాతీయ, అంతర్జాతీయ ఈవెంటల నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. షార్లెట్ డుజార్డిన్(39).. 2012 లండన్ ఒలింపిక్స్‌లో రెండు బంగారు పతకాలను గెలుచుకుంది. 2016లో మరొక స్వర్ణం సాధించింది. 2021 టోక్యో ఒలింపిక్స్ నుంచి రెండు కాంస్యలతో సహా మొత్తం ఆరు ఒలింపిక్ పతకాలను సాధించింది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఆకాశ్ పూరీ.. ఇకనుంచి ఆకాశ్ జగన్నాథ్

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ తనయుడు ఆకాశ్ పూరీ పేరును ఆకాశ్ జగన్నాథ్‌గా మార్చుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈవిషయాన్ని తెలియజేశారు. ఇకపై తన పేరు ఆకాశ్ పూరీ కాదని.. ఆకాశ్ జగన్నాథ్ అని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. కొత్త పేరు.. కెరీర్ పరంగా ఆయన నూతన విజయాలు అందుకోవాలని నెటిజన్లు కోరుకుంటున్నారు. ఉన్నట్టుండి ఆకాశ్ తన పేరు మార్చుకోవడానికి గల కారణం చెప్పలేదు. పూరీ జగన్నాథ్ తనయుడిగా ఆకాశ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 'చిరుత', 'బుజ్జిగాడు' తదితర చిత్రాల్లో బాలనటుడిగా అలరించారు. 'ఆంధ్రాపోరీ'తో హీరోగా మారారు. ఆ తర్వాత 'మెహబూబా', 'రొమాంటిక్', 'చోర్ బజార్' సినిమాల్లో నటించారు. ఆయా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమయ్యాయి.




## జంధ్యాల మార్క్.. మారుతీనగర్ సుబ్రమణ్యం




దర్శకుడు లక్ష్మణ్ కార్య ఇంతకు ముందు 'హ్యాపీ వెడ్డింగ్' అనే సినిమాకి దర్శకత్వం వహించాడు. అయితే ఆ సినిమా ఆశించినంతగా నడవలేదు, కానీ లక్ష్మణ్ కార్య దర్శకత్వ పటిమ ఏంటో ఆ సినిమా ద్వారా తెలిసింది. అందుకే ఇప్పుడు రెండో సినిమాగా 'మారుతీనగర్ సుబ్రమణ్యం'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమాకి లక్ష్మణ్ కార్య దర్శకత్వంతో పాటు, రచన, మాటలు, స్క్రీన్ ప్లే కూడా అందించారు. ఈ సినిమా త్వరలోనే విడుదలవుతుందని తెలుస్తోంది. అయితే ఈ సినిమా గురించి పరిశ్రమలో ఒక టాక్ బయలుదేరింది. అదేంటంటే ఈ సినిమాని ఇప్పటికే కొంతమంది పరిశ్రమలోని వారు చూసారని, ఈ సినిమా చూసిన తరువాత నవ్వకుండా ఉండలేరు అని అంటున్నారు. ఈ సినిమాలో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషించారు. మామూలుగానే ప్రేక్షకులు ఒక సినిమాలో క్యారెక్టర్ పాత్రలో కనపడే రావు రమేష్ చెప్పిన మాటలని ఎంతో ఆస్వాదిస్తారు, అలాంటిది ఇప్పుడు అయన ప్రధాన పాత్రలో చేస్తున్న సినిమాలో అతని చెప్పే మాటలకి పడి పడి నవ్వాల్సిందే అని ఈ సినిమా చూసిన వాళ్ళు చెపుతున్నారు. ఇంకొక ఆసక్తికర అంశం ఏంటంటే ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీస్ మేకర్స్ కూడా చూసారని, అందుకే వాళ్ళు ఈ సినిమాని టేక్ అప్ చేసారని ఒక వార్త నడుస్తోంది. అలాగే ఈ సినిమా ప్రముఖ దర్శకుడు సుకుమార్ కూడా చూసి ఎంతో ఆస్వాదించారని తెలుస్తోంది. ఇందులో రావు రమేష్ లాంటి నటుడికి ఒక ఫుల్ లెంగ్త్ రోల్ ఇస్తే తన మాటలతో ఎలా ప్రేక్షకులని మంత్రం ముగ్దుల్ని చేస్తాడో ఈ సినిమా నిరూపిస్తుంది అని కూడా అంటున్నారు. హింసాత్మక సినిమాలతో ప్రేక్షకుడికి ఊపిరి ఆడక ఉన్నటువంటి ఈ సమయంలో ఈ 'మారుతీనగర్ సుబ్రమణ్యం' ప్రాణవాయువు లాంటిదని అంటున్నారు. 'ఇది ఒక జంధ్యాల మార్కు సినిమాలా ఉంటుంది' అని ఈ సినిమా చూసిన వ్యక్తులు అంటున్నారు. దర్శకుడు జంధ్యాల సునిశితమైన హాస్యంతో తనదైన శైలితో ప్రేక్షకులను తన సినిమాలతో కడుపుబ్బా నవ్వించేవారు, ఇప్పుడు అలాంటి సినిమాలు కరువయ్యాయి, కానీ ఈ 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమాతో ఆ కరువు తీరిపోతుంది అని అంటున్నారు. అలాగే ఇంత వరకు క్యారెక్టర్ పాత్రలు వేస్తూ వచ్చిన రావు రమేష్ ఈ సినిమాతో ప్రధానపాత్రలో కనపడుతున్నారు. మధ్య తరగతి కుటుంబాలకి చెందిన కథలు ఈమధ్య రావటం మానేశాయి, ఈ 'మారుతీనగర్ సుబ్రమణ్యం' తో అటువంటి సినిమాలకి శ్రీకారం జరుగుతుందని పరిశ్రమలో అనుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు అందరినీ అలరించాయి, ట్రేండింగ్ కూడా అయ్యాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఆగస్టు మూడో వారంలో విడుదల కావచ్చు అని అంటున్నారు.

## పుష్ప-2 ఆలస్యం అయినా.. అంచనాలు మించుతుంది

### నటుడు అల్లు శిరీష్ ఆసక్తికర కామెంట్స్

పుష్ప-2 ఆసల్యం అయినా ప్రేక్షకుల అంచనాలను మాత్రం అందుకుంటుందని అల్లు శిరీష్ కామెంట్ చేశారు. తన సోదరుడు, నటుడు అల్లు అర్జున్ హీరోగా నటిస్తోన్న 'పుష్ప 2' పై నటుడు అల్లు శిరీష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పుష్ప 2' విడుదల ఆలస్యం కానుందంటూ జరుగుతోన్న ప్రచారంపై 'బడ్డీ' ప్రమోషన్స్‌లో స్పందించారు. సినిమా ఎప్పుడు వచ్చినా అభిమానుల అంచనాలను తప్పకుండా అందుకుంటుందన్నారు. 'పుష్ప 2'పై మీ ఉత్సాహాన్ని ఇలాగే కొనసాగించండి. డిసెంబర్ 6వ తేదీ లేదా ఎప్పుడు వచ్చినా ఆ సినిమా తప్పకుండా మీ అంచనాలు అందుకుంటుంది. ఇది మా అన్నయ్య సినిమా అని నేను ఈ విషయాన్ని చెప్పడం లేదు. సుకుమార్ చాలా అద్భుతంగా దీనిని చెక్కుతున్నారని ఫిల్మ్‌నగర్‌లో మాట్లాడుకుంటుంటే అది నావరకూ వచ్చింది. దానినే మీతో పంచుకుంటున్నా' అంటూ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ డ్రామా మూవీ 'పుష్ప ది రైజ్'. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఇది తెరకెక్కింది. సుకుమార్ దర్శకుడు. రష్మిక కథానాయిక. దీనికి కొనసాగింపుగా 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. తొలుత దీనిని ఆగస్టు 15న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించినప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల డిసెంబర్ ఆరో తేదీకి వాయిదా వేశారు. మరోవైపు, 'ఊర్వశివో రాక్షసివో' తర్వాత అల్లు శిరీష్ నటించిన చిత్రం 'బడ్డీ'. స్టూడియో గ్రీన్ పతాకంపై తెరకెక్కింది. గాయత్రి భరద్వాజ్, గోకుల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సామ్ ఆంటోన్ దర్శకత్వం వహించగా.. కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఆగస్టు 2న విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు నగరాల్లో ఇప్పటికే ప్రీమియర్స్ వేయగా మంచి టాక్ లభించింది.




## నారా రోహిత్ సుందరకాండ




నారా రోహిత్ హీరోగా వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో 'సుందరకాండ' చిత్రం తెరకెక్కుతుంది. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి ఈ ఫన్ ఫిల్డ్ రోమ్-కామ్‌ను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నారా రోహిత్. అయన నటిస్తున్న 20వ చిత్రమిది. నేడు నారా రోహిత్‌కి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో రోహిత్ ఇన్నోసెంట్ లుక్స్‌లో కూల్ డ్రెస్‌లో క్లాసీ, ఛార్మింగ్ గా కనిపించారు. చక్కని ప్రేమకథతో ఈ చిత్రం రూపొందుతుందని మేకర్స్ తెలిపారు. త్వరలో టీజర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. నారా రోహిత్ సరసన విర్తి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రదీప్ ఎమ్ వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com